www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్ దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 246  ఆదివారం, మే 31, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## పట్టణ పేదలకు పెద్దన్న
# రేవంత్ రెడ్డి కానుక

- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన



**హైదరాబాద్,మే 30 :** పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మిగతా2లో...

## మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో
# పోటీచేయను


● ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పకుంటా... ● లేకుంటే బిఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పకుంటుందా..? ● రైతుల ముసుగులో లబ్ధికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు ● ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం ● కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం ● హరీశ్‌రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు ● మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్ ● మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మే 30 :** తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటు ఒదా అని సిఎం రేవంత్ సవాల్ మిగతా2లో...

## కర్నాటక సిఎల్‌పి నేతగా
# డికె ఏకగ్రీవ ఎన్నిక

- 3న ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం
- డికెను సిఎల్‌పి నేతగా ప్రతిపాదించిన సిద్ధరామయ్య
- నాయకత్వ మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్



**బెంగళూరు,మే 30 :** కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ మిగతా2లో...

## కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

- వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్



2లో

# రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

- బలమైన ధూళితో చీకట్లు కమ్ముకున్న పలు జిల్లాలు
- భాయందోళనలకు గురైన ప్రజలు



**జయపుర,మే 30 :** రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపో యింది. శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది. థార్ ఎడారి నుంచి వీచిన బలమైన గాలుల కారణంగా ఆకాశమంతా ఇసుక రేణువులు కమ్ముకొని, పగటిపూటే ఒక్కసారిగా చీకట్లు ముసురుకోవడంతో స్థానికులు భయాందోళన లకు గురయ్యారు. ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్‌లోని చురు, బీకనీర్, హనుమాన్‌గఢ్, మిగతా2లో...

## మోసపు హామీలతో
# గద్దెనెక్కి దగా

- కాంగ్రెస్ పాలనలో రైతులు మోసపోయారు
- బిజెపి ప్రజల్లోకి వెళితే తప్ప ప్రభుత్వం మేల్కోలేదు
- కేంద్రాన్ని విమర్శించడం తప్ప చేసిందేమీ లేదు
- మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే 30:** మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల చేతిలో రైతులు విలవిల్లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకాని తనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపారని.. తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం గతంలో ఎలా ఉండేదో ఇప్పుడు అలానే ఉందని మిగతా2లో...

## మధ్యప్రదేశ్‌లో
# ఘోర ప్రమాదం

- ట్రాక్టర్ బోల్తా పడి ఆరుగురు మృతి
- మరో 40మందికి తీవ్ర గాయాలు




**భోపాల్,మే 30 :** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 50 మంది ప్రయాణికులతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడటంతో ఆరుగురు మరణించారు. 40 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన మధ్యప్రదేశ్, అనుప్పూర్ జిల్లా, గింజ్రి గ్రామ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పడానియా గ్రామానికి చెందిన 50 మందికి పైగా స్థానికులు ఒక మతపరమైన కార్యక్రమం కోసం బిజోరా గ్రామానికి ట్రాక్టర్‌లో మిగతా2లో...

## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

● ప్రాజెక్టు మరమ్మత్తులపై ఎందుకీ తాత్సారం ● ప్రభుత్వం తీరుపై బండారు దత్తాత్రేయ విమర్శలు



2లో



(AI-Generated Image)

## గ్రీన్‌కార్డు దరఖాస్తు
# దారులకు ఊరట

- నిబంధనలపై అమెరికా యూటర్న్

**వాషింగ్టన్,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. మిగతా2లో...

## మంత్రాలయం వద్ద
# విషాద ఘటన

- తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు



2లో

# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

(మొదటి పేజీ తరువాయి)

విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ధి కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధ్యాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన దిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్ఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

# పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజక వర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ - గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనీల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. రైతుల దగ్గర నుంచి కేంద్రం నేరుగా కొనదు.. మీ దద్దమ్మ తనం కేంద్రం మీద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమీషన్లు, భూ దందాల మీద ఉన్న దృష్టి రైతుల మీద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కమీషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ వ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని.. ఎక్కడ గోదాంలు ఖాళీగా లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 'విదేశాలకు సప్లై చేయాలి అంటే ఫెస్టిసైడ్ వాడ కూడదు. క్షేత్ర స్థాయిలో ఆర్గానిక్ ఫార్మింగ్‌పై అవగాహన కల్పిస్తుందా? రైతుల ఉసురు తీసుకుంటుంది ఈ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య ఎందుకు లేదు. 6 నెలల ముందు గన్ని బస్తాలు తెచ్చుకుంటే ఏమయ్యింది.

ఇక్కడ పండే సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తున్నారు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. తక్కువ ధరకు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి ఇక్కడ నాశి రకం సన్న బియ్యాన్ని పేద ప్రజలకి అందిస్తున్నారు. పేదలను, రైతులను మోసం చేస్తున్నారు. అందరికీ కేంద్రాన్ని విమర్శించడం అలవాటు అయింది. ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణ నుంచి కేంద్రం తీసుకుంది. ఈ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని అనుకుంటుంది. ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలని ప్రధాని పదేపదే చెపుతున్నారు. ధాన్యం సేకరణపై కేంద్రం గతంలో 9 సార్లు పొడిగింపు ఇచ్చింది. ఎప్పుడూ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయలేదు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారు. గతంలో బీర్ఎస్ అదే పని చేసింది. కేంద్రం ఇప్పటి వరకు ఇచ్చిన కోటను పూర్తి చేయలేదు. 52.24 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రంతో ఒప్పందం జరిగింది. ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.

# కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్‌పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్‌పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్‌పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.

# రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

(మొదటి పేజీ తరువాయి)

గంగానగర్ జిల్లాలపై ఈ తుపాను ప్రభావం తీవ్రంగా చూపింది. చురూ పరిసర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. భారీ ఎత్తున లేచిన ఇసుక మేఘాలు యావత్ ప్రాంతాన్నీ చుట్టేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తీవ్రమైన ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన బీభత్సం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో ఇలాంటి భీకర వాతావరణమే కనిపించింది. నిన్న ధోల్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మారుతున్న ఈ వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. జైపూర్‌లోని వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తరహా ఇసుక తుఫానులు, ఈదురు గాలులతో కూడిన వాతావరణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇసుక తుఫాన్ కారణంగా రోడ్లు, వీధులు, హైవేలపై మొత్తం చీకటి కమ్మేసింది. బికనీర్ నగరం మొత్తం ఇసుక పొగతో నిండిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. స్థానికులు ఇళ్లు నుంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. ఇసుక దుమ్ముతో కూడిన గాలులు తీవ్రమవడంతో ఆ ప్రాంతంలో స్థానికులు భయంతో వణికిపోయారు. ఇసుక తుఫాన్ , తీవ్రమైన గాలులతో నగరంలో సాధారణ జన జీవనం ఒక్కసారిగా స్థంభించిపోయింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు నిలిచిపోయింది. షాపులు మూసివేశారు దుకాణదారులు. కొన్నిచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.

# మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

బయల్దేరారు. వీరంతా వెనుక ట్రాక్టర్‌లో ఉన్నారు. ఈ క్రమంలో గింప్రి గ్రామం వద్దకు రాగానే ట్రాక్టర్ ట్రాలీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్‌లోని వారంతా ట్రాలీ కింద చిక్కుకుపోయారు. ఒకరిమీద ఒకరు పడిపోయి, తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఈ ఘటనలో ఆరుగురు మరణించగా, 40 మందికిపైగా గాయపడ్డారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న స్తానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. స్థానికులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. వీరిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. బాధితులకు చికిత్స కొనసాగుతోంది. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల సాయం ప్రకటించారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# గ్రీన్‌కార్డు దరఖాస్తుదారులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రకటించింది. తాత్కాలిక వీసాలపై ఉన్నవారు గ్రీన్ కార్డ్ పొందాలంటే తమ స్వదేశంలోనే దరఖాస్తు చేసుకోవాలని గత వారం అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ప్రకటనతో హెచ్1బీ వీసాదారులు, విదేశీ విద్యార్థులు, తాత్కాలిక ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై తాజాగా డీహెచ్ఎస్ వివరణ ఇచ్చింది. ఈ నిబంధన ఎప్పట్నుంచో ఉందని, ఇమిగ్రేషన్ అధికారులకు తమ విచక్షణాధికారాన్ని గుర్తు చేయడానికే గత వారం తాము మార్గదర్శకాలు విడుదల చేశామని తెలిపింది. రఖాస్తుదారుడి పరిస్థితులు, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ ప్రయోజనాల వంటి అంశాలను పరిశీలించి అతడు అమెరికాలో ఉండాలా, స్వదేశానికి వెళ్లాలా అనే విషయంపై ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని డీహెచ్ఎస్ తెలిపింది.

# కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

**హైదరాబాద్,మే 30 :** హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్ అప్పుల పాలు చేశారు అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు మీదకు రండి.. మీకు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

# కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

**పెద్దపల్లి,మే 30 :** లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని దత్తాత్రేయ పేర్కొన్నారు.

# మంత్రాలయం వద్ద విషాద ఘటన

## - తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు

**కర్నూలు,మే 30 :**మంత్రాలయం వద్ద విషాదం చోటుచేసుకుంది. తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లిన ఐదుగురు గల్లంతయ్యారు. హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర (5), సతీష్ (35), మంత్రాలయంకు చెందిన రాఘవేంద్ర (25), ధను (23), ఉరవకొండకు చెందిన సంధ్య (22) నదిలో గల్లంతైన వారిలో ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రాలయంలోని ఓ ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి పూజకు హాజరైన బంధువులు, పూజ అనంతరం సమీపంలోని తుంగభద్ర నదికి వెళ్లి ఈతకు దిగినట్లు సమాచారం. నీటి లోతు అంచనా వేయకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలుస్తోంది. ఘటనలో ఆదోనికి చెందిన అపర్ణ సురక్షితంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని గుర్తించేందుకు పోలీసులు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఒక మృతదేహం లభ్యమైనట్లు సమాచారం. గల్లంతైన మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# విజయవాడ హైవేపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం.. 36 మంది ప్రయాణికులు సేఫ్



**నల్గొండ జిల్లా,మే 30 :** నల్గొండ జిల్లాలో ఓ ప్రైవేటు బస్సు దగ్ధమైంది. చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామ శివారులో హైదరాబాద్-విజయవాడ ప్రధాన రహదారిపై ఓ ప్రైవేటు టావెల్స్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును పక్కకు ఆపి, ప్రయాణికులను అప్రమత్తం చేశారు.దీంతో బస్సులోని 36 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అయితే లగేజీ మొత్తం కాలిపోయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

# మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి

■ ఔట్‌సోర్సింగ్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి..

■ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

**బాలానగర్ మే 31 ( పీపుల్స్ న్యూస్)**
మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మున్సిపల్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు హాజరై తమ డిమాండ్లకు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర మున్సిపల్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏసు రత్నం మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా మున్సిపల్ సేవల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం వెంటనే శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్మికులకు రెండో పీఆర్సీ అమలు చేసి కనీస వేతనాన్ని రూ.26,000కు పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది గంటల పనిదినాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ మాట్లాడుతూ, ఒకే విధమైన పని చేస్తున్న కార్మికులకు సమాన వేతనం చెల్లించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ప్రతి కార్మికుడికి వారానికి ఒక రోజు వేతనంతో కూడిన సెలవు కల్పించాలని, విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో కార్మికుడు మరణించిన సందర్భంలో అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ధర్నా అనంతరం కార్మికుల ప్రధాన




సమస్యలు, డిమాండ్లను వివరించిన వినతిపత్రాన్ని జోనల్ కమిషనర్‌కు సమర్పించారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఐలయ్య, జగదీష్, దావీదు, రాజు గౌడ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అ ధిక సంఖ్యలో మున్సిపల్ కార్మికులు హాజరై తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.
ప్రధాన డిమాండ్లు...

**--మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలి.**
**-- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి.**
**-- రెండో పీఆర్సీ అమలు చేసి, ఎనిమిది గంటల పనిదినాన్ని అమలు చేయాలి.**
**-- సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.**
**-- వారానికి ఒక రోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి.**
**-- కార్మికుడు మరణిస్తే అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలి.**

# నకిలీ నంబర్ ప్లేట్ వాడుతున్న వ్యక్తి అరెస్ట్

- చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు.




ORIGINAL VEHICLE No. TS11EK3139 | FAKE VEHCILE No. TS11EK3139 (ACTUAL VEHICLE No. TS11QTR4778)

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో మే 30 (పీపుల్స్ న్యూస్) :**
నకిలీ నంబర్ ప్లేట్ వాడుతున్న వ్యక్తి ని చార్మినర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం... జాఫర్ రోడ్, యాకుత్‌పురా మీర్జా హాషిమ్ మీర్జా హాషిమ్ రజా ట్రాఫిక్ చలానాల నుండి తప్పించుకోవడానికి ప్రభుత్వ/అమలు అధికారులను తప్పుదోవ పట్టించే/మోసం చేసే ఉద్దేశ్యంతో.. ఆర్‌టీఓ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించని తన హోండా యాక్టివా వాహనానికి టీఎస్ 11ఈకె 3139 అనే నకిలీ నంబర్ ప్లేట్‌ను ఉపయోగించినట్లు తేలింది. ఈ నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్‌ను ఉపయోగించి నిందితుడు మీర్జా హాషిమ్ రజా పలుమార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించాడు. దీనివల్ల, ఆ నంబర్ గల అసలైన వాహన (హోండా షైన్) యజమాని అయిన దిల్‌సుఖ్‌నగర్, గడ్డిఅన్నారం నివాసి ప్రదీప్ సురేష్ కుల్కర్ణి పేరిట తప్పుడు ట్రాఫిక్ చలానాలు జనరేట్ అయ్యాయి. దీంతో . హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసులు తమ తనిఖీలలో భాగంగా, ఒక వ్యక్తి తన వాహనాన్ని సంబంధిత ప్రాంతీయ రవాణా కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించకుండా, ఇతరుల వాహన నంబర్‌తో కూడిన నకిలీ నంబర్ ప్లేట్‌ను వాడుతున్నట్లు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగా, హైదరాబాద్ సిటీలోని చార్మినార్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడి అసలైన వాహనం నంబర్ టీఎస్ 11 క్యూటీఆర్ 4778 గా గుర్తించారు. దీనికి సంబంధించి, చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో బిఎన్ఎస్ మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 192 కింద క్రిమినల్ కేసు నమోదైంది. నిందితుడు మీర్జా హాషిమ్ రజాకు సిఆర్‌పిసి , సమానమైన బిఎన్ఎస్ఎస్ నోటీసు జారీ చేశారు. అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తులో ఉంది. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ మరియు చార్మినార్ పోలీసుల సమన్వయ ప్రయత్నాల ద్వారా ఈ నేరాన్ని ఛేదించారు పోలీసుల తనిఖీ , విచారణలో, నకిలీ, ఒకే రకమైన లేదా మార్పులు చేసిన నంబర్ ప్లేట్‌లను ఉపయోగించడం అనేది భారతీయ న్యాయ సంహిత , మోటార్ వాహనాల చట్టం ప్రకారం తీవ్రమైన శిక్షార్హమైన నేరమని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. ఇటువంటి ఉల్లంఘనలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ లేదా మార్పులు చేసిన నంబర్ ప్లేట్‌లను ఉపయోగించే వాహనాలను గుర్తించడానికి వాహనాల కదలికలను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం సిసిటివి నిఘా ఏఎన్‌పిఆర్ కెమెరాలతో కూడిన అధునాతన సాంకేతిక వ్యవస్థలను కలిగి ఉంది. వాహన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ల దుర్వినియోగానికి సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్నా.. ప్రజలు https://echallan.tspolice.gov.in వెబ్‌సైట్ ద్వారా గానీ, echallan-helpdesk.hyd@gmail.com ఈమెయిల్ ఐడీ ద్వారా గానీ, లేదా ఇ-చలాన్ ట్రాఫిక్ వాట్సాప్ మొబైల్ నంబర్: **8712661690** ద్వారా గానీ పోలీసులకు నివేదించాల్సిందిగా కోరారు

# పరిశ్రమలో ప్రమాదానికి గురైన మహిళా కార్మికురాలికి రూ.1.75 లక్షల నష్టపరిహారం

■ కార్మిక నాయకుడు రవి చొరవతో కుటుంబానికి న్యాయం

**బాలానగర్ మే 31 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌పీ రోడ్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న గాయత్రి ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న ఓ మహిళా కార్మికురాలు విధి నిర్వహణలో ఉండగా జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రమాదవశాత్తు యంత్రం లో చిక్కుకుని ఆమె కుడి చేయి తీవ్రంగా దెబ్బతినడంతో కుటుం బం ఆందోళనకు గురైంది. గత కొంతకాలంగా ఆ సంస్థలో పనిచేస్తున్న సదరు మహిళా కార్మికురాలికి ప్రమాదం జరిగిన వెంటనే యాజమాన్యం చికిత్స అందించినప్పటికీ, అనంతరం నష్టపరిహారం విషయంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో తోటి కార్మికుల సూచన మేరకు బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు రాష్ట్ర కార్మిక నాయకుడు, శివశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయాన్ని ఆశ్రయించి తమ గోడును వినిపించారు. విషయం తెలుసుకున్న కార్మిక నాయకుడు రవి వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సంస్థ యాజమాన్యంతో చర్చలు ప్రారంభించారు. ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన మహిళా కార్మికురాలికి న్యాయం జరగాలని స్పష్టం చేస్తూ పలుమార్లు యాజమాన్యంతో చర్చలు జరిపారు. బాధిత కుటుంబ పరిస్థితిని వివరించి



మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. దీంతో యాజమాన్యం సానుకూలంగా స్పందించి మహిళా కార్మికురాలికి రూ. 1,75,000 నష్టపరిహారం అందించేందుకు అంగీకరించింది. అనంతరం ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు కార్మిక నాయకుడు రవి చేసిన కృషిని కొనియాడుతూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలిచి న్యాయం జరిగేలా కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ఎప్పటికప్పుడు పోరాడుతూ, ఇలాంటి ఘటనల్లో బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని కార్మిక నాయకుడు రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, చారి, నరసింహాతో పాటు పలువురు కార్మికులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, పోలీస్ ఇన్‌స్పెక్టర్.



**హైదరాబాద్ , క్రైమ్ బ్యూరో మే 30 (పీపుల్స్ న్యూస్) :** క్రిమినల్ దుష్ప్రవర్తనకు పాల్పడినందుకు హైదరాబాద్, టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పోలీస్ ఇన్‌స్పెక్టర్ బతుల మహేందర్‌పై కేసు నమోదు చేశారు. హైదరాబాద్, టీజీసీఎస్‌బీ, సీసీపీఎస్‌లో నమోదైన సైబర్ ఫ్రాడ్ కేసులో ఫిర్యాదిదారుడి కుటుంబ సభ్యులను, స్నేహితులను చేర్చకుండా ఉండేందుకు, అంటే అధికారికంగా సహాయం చేస్తానని చెప్పి, ఏఓ గతంలో ఫిర్యాదిదారుడి నుండి రూ. 9,00,000/- లంచం డిమాండ్ చేశారు. ఆ డిమాండ్‌కు అనుగుణంగా, ఏఓ ఇప్పటికే ఫిర్యాదిదారుడి నుండి రూ. 5,00,000/- లంచం పాక్షిక చెల్లింపును నగదు రూపంలో స్వీకరించారు. తదనంతరం, 30.05.2026న, ూూ తన కార్యాలయంలో ఫిర్యాదిదారుడిని మిగిలిన రూ. 4,00,000/- లంచం కోసం మళ్ళీ డిమాండ్ చేసి, బెదిరించాడు. ఎసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ బృందం అతనిని అతని కార్యాలయంలో పట్టుకుంది. ఈ విధంగా, ూూ తనకు తానుగా అక్రమ ప్రయోజనం పొందడానికి అనుచితంగా , నిజాయితీ లేకుండా ప్రవర్తించాడు. ఎఒ నివాసంలో సోదాలు నిర్వహించబడ్డాయి. సోదాల సమయంలో, లెక్కలో లేని రూ. 13,00,000/- నగదు, బంగారు ఆభరణాలు , కొన్ని ఆస్తి పత్రాలు కనుగొనబడి, స్వాధీనం చేసుకున్నారు. ఎఓ ఆస్తులకు సంబంధించి తదుపరి ధృవీకరణ జరుగుతోంది. అతనిని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కోసం నాంపల్లిలోని ఎస్పీఈ. ' ఎసీబీ కేసుల అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరచబడతాడు. కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదిదారుడి వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి.

# పదవి విరమణ పొందిన అధికారులకు ఘనంగా సత్కరించిన: మల్కాజిగిరి కమిషనర్ సుమతి

**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో, మే 30 (పీపుల్స్ న్యూస్)**
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తున్న ఆరుగురు పోలీస్ అధికారులను మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి సుమతి శాలువాతో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ సుమతి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని కుటుంబంతో కలిసి ప్రశాంతంగా సమయాన్ని గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్, ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కె. కరుణ సాగర్ (ఏసిపి క్రైమ్స్), పి బాలరాజు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (కంట్రోల్ రూమ్), టి. ప్రభాకర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎల్బినగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్), మహమ్మద్ అలీ ఏఎస్ఐ (సరూర్నగర్ ఉమెన్ పి ఎస్), ఎం అంజిరెడ్డి ఏఆర్ఎస్ఐ (అంబర్పేట హెడ్ క్వార్టర్), జి నరేందర్ రెడ్డి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ (అంబర్పేట్ హెడ్ క్వార్టర్)లు పదవి విరమణ పొందినారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ శివకుమార్, సిఏఓ అడ్మిన్ శ్రీనివాస్, అశోక్ రెడ్డి, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, రవీంద్ర రెడ్డి, ఎసిపి స్పెషల్ బ్రాంచ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కో ఆపరేటివ్ సెక్రటరీ/ ఎసిపి రమేష్, ఎస్టేట్ ఆఫీసర్ నాయుడు, కో ఆపరేటివ్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, బాలరాజుట్రెజరర్, సువర్ణ పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

## - ఒకరి అరెస్ట్, నగదు మరియు మొబైల్ స్వాధీనం

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో మే 30 (పీపుల్స్ న్యూస్) :** చట్టవిరుద్ధంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తిని గోషామహల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం.... హైదరాబాద్, బేగంబజార్, నారాయణ భవన్ కు చెందిన వేణుగోపాల్ శర్మ అలియాస్ ఇడ్లీ (59) బెట్టింగ్ నిర్వాహకుడు బేగంబజార్‌లోని నారాయణ భవన్ లో ఇతర కమ్యూనికేషన్ మాధ్యమాల ద్వారా బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తూ పట్టుబడ్డాడు. పోలీసుల విచారణలో నిందితుడు తన అనుచరులతో కలిసి "గోదావరి అసోసియేట్స్" పేరుతో క్రికెట్ మరియు రేస్‌కోర్స్ బెట్టింగ్‌లను నిర్వహిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు, తనిఖీ సమయంలో నిందితుడు వాట్సాప్ (ఔప్ట్రఫ్‌రాూజూజూ) మరియు, మధ్యవర్తుల ద్వారా పంటర్ల నుండి బెట్టింగ్ సొమ్మును వసూలు చేస్తున్నట్లు అంగీకరించాడు. అంతేకాకుండా, సాక్ష్యాలను దాచడానికి బెట్టింగ్‌కు సంబంధించిన వాట్సాప్ చాట్‌లను డిలీట్ చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు అలవాటు పడిన నేరస్థుడని, గతంలో గోషామహల్ మరియు చార్మినార్ పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు బెట్టింగ్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై క్రైమ్ నెం. 193/2026 కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడే ఆటగాళ్లు, నిర్వాహకులు , ప్రోత్సహించే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను నిరంతరం గమనిస్తూ, బెట్టింగ్ వల్ల వచ్చే నష్టాలు మరియు చట్టపరమైన పరిణామాలపై వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరుతున్నాము.ప్రజలు ఎలాంటి బెట్టింగ్ లేదా జూద క్రీడల్లో పాల్గొనవద్దని, ఇటువంటి చట్టవిరుద్ధమైన పనుల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.గోల్కొండ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ జి చంద్ర మోహన్, గోషామహల్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో, గోషామహల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది చురుకైన సహకారంతో ఈ అరెస్ట్ చేశారు. అనంతరం మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.



# గ్యాస్ బుక్ చేస్తే 3 వారాలు ఆగాల్సిందే : సిలిండర్ల డెలివరీలో ఏజెన్సీల మాయ



**హైదరాబాద్:** నగరంలో వంట గ్యాస్ వినియోగదారులకు తిప్పలు ఇంకా తప్పడం లేదు. వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ ఏజెన్సీల తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎల్‌పీజీ సిలిండర్ బుక్ చేసిన తర్వాత రెండు, మూడు వారాలైనా సరఫరా చేయడం లేదు. ఏజెన్సీల వద్దకు పలుమార్లు తిరిగితే తప్ప సిలిండర్ రాని పరిస్థితి ఉంది.గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత ఎలాంటి సమాచారం ఉండటం లేదు. రెండు వారాల తర్వాత అదీ నేరుగా వెళ్లి ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడితేనే సిలిండర్ వస్తోంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరతను అవకాశంగా తీసుకుని డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఇబ్బందులకు పలువురు డీలర్లు తెరతీశారు. బుక్ చేసుకున్న వారికి సీరియల్ నెంబరు ఆధారంగా డెలివరీ చేయాల్సి ఉన్నా కానీ ఆ నిబంధనను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గృహావసర సిలిండర్లను హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హాస్టళ్లకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో 33 లక్షల ఎల్‌పీజీ కనెక్షన్లు ఉన్నాయి. సగటున నిత్యం 70 వేల బుకింగ్‌లు అయ్యేవి. కానీ పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన అనంతరం బుకింగ్‌లు పెరిగాయి. ఈ నేపథ్యంలో 25 రోజుల గడువు ముగిసిన వెంటనే బుక్ చేస్తుండటంతో రోజూ లక్షకు పైగా దాటుతున్నాయి.ఇటీవల జరిగిన ఘటన : భరత్‌నగర్‌కు చెందిన ఎల్?పీజీ వినియోగదారుడు గత నెల 27న సిలిండర్ కోసం బుక్ చేశారు. 3 వారాలైనా రాకపోవడంతో పలుమార్లు ఫోన్?లో ఏజెన్సీని సంప్రదించేందుకు ప్రయత్నించినా ఫోన్లు పని చేయలేదు. చివరకు ఏజెన్సీ వద్దకు వెళ్లి సిలిండర్ రాలేదని ఫిర్యాదు చేస్తే రెండు, మూడు రోజుల్లో వస్తుందని చెప్పి ఈ నెల 23న పంపించారు.పనిచేయని గ్యాస్ ఏజెన్సీల నెంబర్లు : అత్యధిక గ్యాస్ ఏజెన్సీల్లో గతంలో ఉన్న ఫోన్ నెంబర్లు ఇప్పుడు పని చేయడం లేదు. ఫోన్ చేస్తే ఎంగేజ్ రావడం, లేదంటే తీయకపోవడం, అదీ కాదంటే ఫోన్ పని చేయకపోవడం సాధారణంగా మారింది. పలు గ్యాస్ ఏజెన్సీలు కొత్త ఫోన్ నెంబర్లను ఉపయోగిస్తున్నాయి. మరోవైపు దీనిని ఆసరాగా చేసుకొని గ్యాస్ కనెక్షన్ కేవైసీ అప్‌డేట్, ఎమర్జెన్సీ గ్యాస్ బుకింగ్ పేరుతో సైబర్ కేటుగాళ్లు సరికొత్త మోసాలకు పాల్పడుతున్నారు. అమాయకుల అకౌంట్స్‌ను ఖాళీ చేస్తున్నారు. ఈ మేరకు ఇటువంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.అధికారిక పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి : డబ్బు చెల్లిస్తే గ్యాస్ వస్తుందంటూ సందేశాలు వస్తే వెంటనే సైబర్ మోసమని గ్రహించాలి. ఇలా గ్యాస్ బుకింగ్ లేదా కేవైసీ అప్‌డేట్‌ల కోసం గ్యాస్ కంపెనీల అధికారిక యాప్?లు, వెబసైట్‌లను ఉపయోగించాలి. ఆ వివరాలు గ్యాస్? బిల్లులపై ఉంటాయని గమనించండి. ఏదైనా సందేశాలు ఉంటే నేరుగా వాటిని సంబంధిత గ్యాస్? ఏజెన్సీ ఆఫీస్‌కటుకొత్త మోసాలకు పాల్పడుతున్నారు. అమాయకుల అకౌంట్స్‌ను ఖాళీ చేస్తున్నారు. ఈ మేరకు ఇటువంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.అధికారిక పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి : డబ్బు చెల్లిస్తే గ్యాస్ వస్తుందంటూ సందేశాలు వస్తే వెంటనే సైబర్ ఎగాళ్లు సరికొత్త మోసాలకు పాల్పడుతున్నారు. అమాయకుల అకౌంట్స్?ను ఖాళీ చేస్తున్నారు. ఈ మేరకు ఇటువంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.అధికారిక పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి : డబ్బు చెల్లిస్తే గ్యాస్ వస్తుందంటూ సందేశాలు వస్తే వెంటనే సైబర్ మోసమని గ్రహించాలి. ఇలా గ్యాస్ బుకింగ్ లేదా కేవైసీ అప్?డేట్?ల కోసం గ్యాస్ కంపెనీల అధికారిక యాప్?లు, వెబసైట్‌లను ఉపయోగించాలి. ఆ వివరాలు గ్యాస్? బిల్లులపై ఉరు వెళ్లి సంప్రదించండి. ఇలా సైబర్? మోసాలకు గురైతే ఆలస్యం లేకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబరు 1930కి కాల్ చేయండి. లేదా కేంద్ర ప్రభుత్వ అధికారిక పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.గ్యాస్ బుకింగ్ అంటూ మోసాలు : కేవైసీ అప్‌డేట్ చేయాలంటూ వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే గుర్తు తెలియని లింక్?లను క్లిక్ చేయడం, వారు పంపే ఏపీకే ఫైల్స్‌ను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేయడం అత్యంత ప్రమాదకరం. నేరగాళ్లు పంపే ఏ చిన్న యాప్? కూడా డౌన్‌లోడ్ చేయకూడదు. లేదంటే మీ మొబైల్ యాక్సిక్ మొత్తం వారి చేతుల్లోకి వెళ్లిపోతుంది. దీని ద్వారా ఫోన్‌కు వచ్చే బ్యాంక్ ఓటీపీలు, రహస్య సందేశాలు నేరుగా సైబర్ నేరగాళ్లకు చేరిపోతాయి. ఖాతాల్లో డబ్బు మోసగాళ్ల అకౌంట్‌కు బదిలీ అయిపోతుంది.

# సేవలకు సెల్యూట్.. 12 మంది పదవీ విరమణ పోలీసులకు సీపీ రమేష్ ఘన సన్మానం

## -- పోలీసు సిబ్బందికి సైబరాబాద్ సీపీ ఎం. రమేష్ ఆత్మీయ సన్మానం

**సైబరాబాద్ కమిషనరేట్, మే 30 (పీపుల్స్ న్యూస్):** సమాజ భద్రత కోసం దశాబ్దాల పాటు అంకితభావంతో సేవలందించిన 12 మంది పోలీసు సిబ్బందికి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఘన వీడ్కోలు పలికింది. పదవీ విరమణ పొందిన సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేష్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రిటైర్డ్ పోలీసు సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ రమేష్ మాట్లాడుతూ, "పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే. సేవా భావానికి మాత్రం ముగింపు కాదు" అని పేర్కొన్నారు. పోలీసు శాఖ అభివృద్ధికి, ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేసిన ప్రతి ఉద్యోగి అభినందనీయుడేనని ఆయన అన్నారు. క్రమశిక్షణ, నిజాయితీ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకువచ్చిన ఈ రిటైర్డ్ సిబ్బంది సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. కుటుంబ సహకారమే విజయానికి మూలం పోలీసు ఉద్యోగం కేవలం ఒక వృత్తి కాదని, సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని సీపీ రమేష్ పేర్కొన్నారు. ఆ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించడంలో కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని చెప్పారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

అలాగే తమ సుదీర్ఘ అనుభవాన్ని, విలువైన పరిజ్ఞానాన్ని యువ పోలీసు సిబ్బందితో పంచుకుంటూ వారి వృత్తి నైపుణ్యాల పెంపొందనకు తోడ్పడాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో పోలీసు శాఖకు భవిష్యత్తులో కూడా తమ సహకారం అందించాలని కోరారు. పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది శనివారం పదవీ విరమణ పొందిన వారిలో:అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) ఎం. ఫజ్లూర్ రెహమాన్ షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. రామ్‌చందర్‌చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. నరసింహారెడ్డి

జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కమల్ గౌరీ సయ్యద్
అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఎం.డి. సర్దార్ బేగ్
మియాపూర్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఎం. నారాయణ
సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ఎస్ఐలు ఎస్. నాగభూషణం, బి. రమేష్, ఎం. సుధాకర్ రెడ్డి, పి. లక్ష్మయ్య
బాలానగర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పి. హుస్సేన్ పీరా
శంషాబాద్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్

వీరు తమ సుదీర్ఘ సేవా కాలంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ పోలీసు శాఖకు విశేష సేవలందించారు. పలువురు ఉన్నతాధికారుల పాల్గొనిక
ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఓ వెంకట్ రెడ్డి, పోలీస్ సహకార సంఘం ఇన్‌చార్జ్ జి. మల్లేశం పాల్గొన్నారు.







# అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు

## - 21.251 కిలోల గంజాయి స్వాధీనం, ఇద్దరు మహిళల అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 30 (పీపుల్స్ న్యూస్) :** అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ముఠా ను సైఫాబాద్ పోలీసులు గుట్టురట్టు చేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతూ, సైఫాబాద్ పోలీసులు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు మహిళలను పట్టుకున్నారు. వారి వద్ద నుండి లక్షల రూపాయల విలువైన 21.251 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.... నమ్మదగిన సమాచారం మేరకు, ఎన్‌డిపిఎస్ చట్ట నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు పొంది ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 29 న పోలీసు బృందం, మధ్యవర్తులు , క్లూస్ టీమ్ సిబ్బందితో కలిసి లక్డీకాపూల్ రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతం వద్ద నిఘా ఉంచారు. సాయంత్రం సుమారు 4:25 గంటల సమయంలో, లక్డీకాపూల్ రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రైవేట్ ట్రావెల్స్ పార్కింగ్ ప్రాంతం వద్ద మూడు లగేజీ బ్యాగులతో అనుమానాస్పదంగా తిరుగుతున్న నారాయణపేట జిల్లా కు చెందిన తిప్పిగిరి లక్ష్మి అలియాస్ బుగమ్మ (43) ప్రస్తుతం ముంబైలో నివాసం ఉంటుంది. మహారాష్ట్ర ముంబై కి చెందిన సందీప్‌కౌర్ మఖన్ సింగ్ (60) లు అడ్డుకున్నారు. వారి బ్యాగులను తనిఖీ చేయగా, లోపల దాచి ఉంచిన 19 గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి.ఈ మేరకు పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో నిందితులు తాము ఈ గంజాయిని విశాఖ పట్నానికి చెందిన శ్రీను అనే సరఫరాదారు నుండి కొనుగోలు చేశామని, దీనిని తదుపరి విక్రయాలు , పంపిణీ కోసం ముంబైకి తరలిస్తున్నట్లు అంగీకరించారు. ఈ నేరంలో బేబీ , సంపత్ అనే మరో ఇద్దరు అసోసియేట్ల ప్రమేయం కూడా ఉందని, ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారని వెల్లడించారు. దీంతో పోలీసులు 19 ప్యాకెట్లలో ప్యాక్ చేసిన 21.251 కిలోల గంజాయి,రవాణాకు ఉపయోగించిన మూడు లగేజీ బ్యాగులు,నేరానికి ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు నిమిత్తం కేసు ఫైల్‌ను సైఫాబాద్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ ఎన్. రాజేందర్‌కు అందజేశారు. నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకోవడానికి, ఈ అంతర్రాష్ట్ర డ్రగ్ ట్రాఫికింగ్ నెట్‌వర్క్ యొక్క మూలాలను పూర్తిగా ఛేదించడానికి ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ సిటీ, ఖైరతాబాద్ జోన్, సైఫాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆర్. సంజయ్ కుమార్, సైఫాబాద్ ఎస్.హెచ్.ఓ ఎ. సీతయ్య పర్యవేక్షణలో.. దర్యాప్తు అధికారి ఎన్. రాజేందర్ , సబ్-ఇన్‌స్పెక్టర్ ఎం. స్వామి, మహిళా పోలీస్ కానిస్టేబుల్ (కె. వాణి, పోలీస్ కానిస్టేబుల్ జె. లింగస్వామి, మహిళా పోలీస్ కానిస్టేబుల్ వి. దుర్గాభవాని సైఫాబాద్ పి.ఎస్ సిబ్బంది అరెస్టులో పాల్గొన్నారు.



# రాష్ట్రంలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించాలి

**- రాష్ట్ర డిజిపి సివి ఆనంద్.**







**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, మే 30 (పీపుల్స్ న్యూస్) :** రాష్ట్రంలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించడంతో పాటు ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన, జవాబు దారీతనంతో కూడిన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖలో సమూల సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, డీఎస్పీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, 'సమర్థవంతమైన పోలీసింగ్ ప్రమాణాల అవలంబన' అనే అంశంపై ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మారుతున్న సామాజిక పరిస్థితులు, కొత్త సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ ప్రస్తుత పనితీరులో మార్పు రావాలని ప్రభుత్వం ఆశిస్తోందని డీజీపీ పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, పైఅధికారుల పట్ల గౌరవం లేకపోవడం, అవినీతి వంటి ప్రతికూల ధోరణులకు అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు. పోలీసు సేవలందింపులో గణనీయమైన మార్పు తీసుకురావాలన్నారు. ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ కఠిన క్రమశిక్షణ పాటించాలన్నారు.గడిచిన మూడు దశాబ్దాలుగా రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ప్రధానంగా మావోయిజం, నక్సలిజం అణచివేతపైనే దృష్టి సారించిందని డీజీపీ గుర్తుచేశారు. గత 15 ఏళ్లుగా నక్సల్స్ ప్రభావం దాదాపుగా తగ్గిపోయినందున.. ప్రస్తుత పోలీసింగ్ అవసరాలకు అనుగుణంగా గ్రేహౌండ్స్, ఎస్ఐబి వంటి ప్రత్యేక విభాగాల ప్రాధాన్యతను పునఃసమీక్షించి, వాటిని పునర్వ్యవస్థీకరించే సమయం వచ్చిందన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తుపదార్థాల (నార్కోటిక్స్) నిర్మూలనకు అధికారులు గట్టిగా కృషి చేయాలని, ఇటీవలి కాలంలో విపరీతంగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీవ్రతరం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతా ప్రమాణాలను క్రమబద్ధీకరించడానికి త్వరలోనే 'ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో'ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రజారోగ్య రక్షణ కోసం ఆహార కల్తీ నిరోధక విభాగాన్ని (ఫుడ్ అడల్టరేషన్ వింగ్), ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూసేందుకు 'విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్' విభాగంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మహిళల భద్రత, బాలల అక్రమ రవాణా నిరోధానికి పెద్దపీట వేయాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని డీజీపీ స్పష్టం చేశారు. భరోసా కేంద్రాలు, షీ టీమ్స్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లలో సీసీటీఎన్ఎస్ సాఫ్ట్‌వేర్, ఇతర సాంకేతిక పరిజ్ఞానాల అమలు సరిగా లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సాంకేతిక వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించేందుకు సీఐడీ డీజీ, టెక్నికల్ సర్వీసెస్ డీజీల పర్యవేక్షణలో యువ ఐపీఎస్ అధికారులతో కూడిన ప్రత్యేక 'డీజీపీ టెక్ టీమ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. డేటా విశ్లేషణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 'హాక్ ఐ ఆల్ట్రా', 'టీజీ-కాప్ ఆల్ట్రా' వంటి అధునాతన అప్లికేషన్లను ప్రవేశపెడతామన్నారు. పోలీస్ శాఖలో అంతర్గత క్రమశిక్షణ అత్యంత కీలకమని, కింది స్థాయి అధికారులు ఎల్లప్పుడూ పైఅధికారులకు తగిన గౌరవం ఇస్తూ, తోటి సిబ్బందితో సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. అధికారులు కేవలం పర్యవేక్షకులుగా కాకుండా నిజమైన నాయకులుగా పనిచేయాలన్నారు. శాంతిభద్రతలను కాపాడేటప్పుడు అత్యున్నత నైతిక విలువలు పాటించాలని, ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాలని స్పష్టం చేశారు.అన్ని జిల్లాల సీపీలు, ఎస్పీలు ప్రతి నెలా 15వ తేదీ లోపు క్రైమ్ రివ్యూ (నేరాల సమీక్ష) సమావేశాలు నిర్వహించాలని, ఆ నివేదికలను అదే నెల 20వ తేదీ లోపు డీజీపీ కార్యాలయానికి, సీఐడీకి పంపాలని ఆదేశించారు. జిల్లాల్లో అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించి, మార్గదర్శకత్వం చేయడానికి నలుగురు ప్రత్యేక డీఐజీలను నియమించాలని యోచిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి యూనిట్ అధికారి నెలకు కనీసం రెండు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఆ వివరాలను స్వహస్తాలతో రికార్డు చేయాలని స్పష్టం చేశారు. వార్షిక తనిఖీలు, క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా.. ప్రతి పోలీస్ యూనిట్ ప్రతిరోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు బాధితుల కోసం సమయాన్ని కేటాయించడం తప్పనిసరి అని ఆదేశించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డీజీపీ హామీ ఇచ్చారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు ?6,000 కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇతర బకాయిలపై ఇటీవలే ముఖ్యమంత్రితో జరిపిన సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే ?2,000 కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన ?4,000 కోట్లను త్వరలో విడతల వారీగా విడుదల చేస్తారని వెల్లడించారు. పెండింగ్ బకాయిలపై సిబ్బంది ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే అన్ని ప్రయోజనాలు అందుతాయని భరోసా ఇచ్చారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో డీజీలు మహేష్ ఎం. భగవత్, వి.వి. శ్రీనివాసరావు, చారు సిన్హాలు ఆయా విభాగాల పనితీరును వివరించారు. ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, ఐజీలు చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు, గజరావ్ భూపాల్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఎస్ హెచ్ఓలు), ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# పదవీ విరమణ తర్వాత వచ్చే రిటైర్మెంట్ సొమ్ము విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి

**- హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్.**











**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 30 (పీపుల్స్ న్యూస్) :** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘ కాలం సేవలందించి, వయోపరిమితి తీరి పదవీ విరమణ పొందుతున్న పోలీస్ అధికారుల గౌరవార్థం శనివారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులను కమిషనర్ శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను (మెమెంటోలను) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖకు సుమారు 42 సంవత్సరాల పాటు వారు అందించిన అంకితభావంతో కూడిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.మీరందరూ ఎంతో అనుభవజ్ఞులు. గతంలో సైకిళ్లపై పెట్రోలింగ్ చేసిన నాటి నుండి నేడు ఇన్నోవా కార్లలో పెట్రోలింగ్ చేసే స్థాయి వరకు పోలీస్ శాఖ ప్రస్థానాన్ని చూశారు. మీరందరూ ఎంతో కష్టపడి పనిచేసినందుకే మన తెలంగాణ పోలీసు శాఖకు దేశంలోనే ఎంతో మంచి పేరు వచ్చిందన్నారు. అలాగే, పదవీ విరమణ తర్వాత వచ్చే రిటైర్మెంట్ సొమ్ము విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, అధిక వడ్డీల ఆశతో మోసపోకుండా కేవలం ప్రభుత్వ సంస్థలలోనే డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. మీకు ఎలాంటి సమస్య వచ్చినా నిర్భయంగా మమ్మల్ని సంప్రదించవచ్చని భరోసా ఇస్తూ, మీ తదుపరి జీవితం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరపున రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కమిషనర్ గారు అధికారులకు అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో ఒక రిజర్వు ఇన్‌స్పెక్టర్ 13 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లు , 13 మంది ఎ.ఎస్.ఐ/ఆర్.ఎస్.ఐ లు, నలుగురు హెడ్ కానిస్టేబుల్/ఏ.ఆర్.హెచ్.సి లు, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఒక జూనియర్ అసిస్టెంట్ మరియు నలుగురు ఎల్.జి.ఇ (రా+జు) లు కలిపి మొత్తం 37 మంది పోలీస్ అధికారులు ఉన్నారు.విధి నిర్వహణ ముగించుకుని సగర్వంగా ఇంటికి వెళ్తున్న రిటైర్డ్ అధికారుల పట్ల గౌరవార్థం, వారిని స్వయంగా వారి నివాసాల వద్ద దింపడానికి కమిషనర్ ప్రత్యేకంగా ప్రభుత్వ వాహనాలను ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిపి (లా అండ్ ఆర్డర్) తఫ్సీర్ ఇక్బాల్, డిసిపి (అడ్మిన్) సొసైటీ ఎక్స్-అఫీషియో ప్రెసిడెంట్ కె. వెంకట లక్ష్మి, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , సొసైటీ సెక్రటరీ నల్లా శంకర్ రెడ్డి,.జెబిజె ఆనంద్ కుమార్ సిఎడిఓ, .యండి ఆసిఫ్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ , ట్రెజరర్ జి.ఎం.ఎస్. విక్టర్, డైరెక్టర్లు కె. రత్నకుమారి, ఎ.ఎస్.డి. శాంతి, డి. లక్ష్మణ్ కుమార్, పి. వినీత్, బి. అప్పల సూరి కో-ఆప్టెడ్ సభ్యులు కె. శ్రీశైలం పాల్గొన్నారు.

# ముష్కిన్ చెరువు మధ్యలో రోడ్డేశారు - రంగంలోకి దిగిన హైడ్రా, రూ.5,500 కోట్ల విలువైన భూములకు ఫెన్సింగ్



**హైదరాబాద్** నార్సింగి సమీపంలోని ముష్కిన్ చెరువులో రియల్టర్ల ఆక్రమణలో ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. చెరువు ఎఫ్?టీఎల్? పరిధిలో ఉన్న తాత్కాలిక షెడ్లను ఖాళీ చేయాల్సిందిగా నెలరోజుల కిందటే ఆదేశించిన హైడ్రా చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. చెరువులోకి వరద నీరు రాకుండా కాలువను మూసేసి నిర్మాణ సంస్థలు ప్రహరీ నిర్మాణం చేశాయి. ముష్కిన్ చెరువు ఎఫ్?టీఎల్? పరిధి 52.20 ఎకరాలు కాగా కొందరు వ్యాపారులు చెత్తను వేరు చేసే యూనిట్లకు అద్దెకిచ్చి మురికికూపంగా మార్చారు. బఫర్ జోన్?తో కలిపి మొత్తం ముష్కిన్ చెరువు 62 ఎకరాలని హైడ్రా తేల్చగా వీటిలో తమ భూమి 18 ఎకరాలు ఉందని పయనీర్ సంస్థ అంటోంది. మరో 12 ఎకరాలు తమదని రైతులు అంటుండగా మరో 4.20 ఎకరాల్ని ఇతరుల క్లెయిమ్ చేసుకుంటున్నారు.34.21 ఎకరాలు కొట్టేసే యత్నం : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పలగూడ - నార్సింగి గ్రామాల పరిధిలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. చెరువు అభివృద్ధి పేరుతో చేస్తున్న కబ్జాలకు చెక్ పెట్టింది. చెరువులోని రూ.5,500 కోట్లు విలువైన కబ్జాలను తొలగించి భూమిచుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. హెచ్?ఎండీఏ లెక్కల ప్రకారం చెరువు 52.20 ఎకరాల పరిధిలో ఉండగా మధ్యలోంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కొట్టేసే ప్రయత్నం జరిగిందని హైడ్రా పేర్కొంది. సీఎస్?ఆర్ నిధులతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన నిర్మాణ సంస్థ అభివృద్ధి మాటున కబ్జాలకు ప్రయత్నం చేసింది.గ్రామ రికార్డ్స్ ప్రకారం చెరువు పరిధి 59.11 ఎకరాలు కాగా ఇందులో ప్రభుత్వ శిఖం 20.23 ఎకరాలు మిగతా అంతా పట్టా ల్యాండ్. అక్కడ ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టరాదనే నిబంధనల్ని ఉల్లంఘించిన రియల్టర్లు పేదల పేరిట గుడిసెలు వేసి కొట్టేయాలని ప్రయత్నించారు. రెండు నెలల నుంచి ఖాళీ చేయమని చెప్పి తగిన సమయం ఇచ్చిన హైడ్రా పేదలు గుడిసెలు ఖాళీ చేసి వెళ్లిపోవటంతో చెరువు ఎఫ్?టీఎల్? హద్దులు నిర్ధారించి హైడ్రా ఫెన్సింగ్ వేస్తోంది. చెరువు మధ్యలో వేసిన కట్ట తొలగించింది.హైడ్రా ముందస్తు చర్యలు : మరోవైపు రానున్న వర్షాకాలంలో నగర ప్రజలు ఇబ్బందిపడకుండా హైడ్రా ముందస్తు చర్యలు చేపడుతోంది. వరద నీరు సాఫీగా సాగేలా పోలీసు, జీహెచ్ఎంసీ, నీటిపారుదల, ఐఎండీ, యూబీడీ, జలమండలి అధికారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమీక్ష నిర్వహించారు. వరద కాలువల్లో పూడిక తీత పనులు ముమ్మరంగా జరగాలని అన్నారు. ఇందుకు హైడ్రా పూర్తి సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. జీహెచ్ ఎంసీ పరిధిలో మొత్తం 523 వాటర్ లాగింగ్ పాయింట్లు ఉండగా అందులో 105 వరకూ మేజర్, 157 మీడియం, 261 మైనర్?గా గుర్తించినట్లు వివరించారు. అక్కడ నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని రంగనాథ్ గుర్తుచేశారు.అన్ని శాఖలతో హైడ్రా సమన్వయం : రహదారులపై నీరు నిలిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, గంటల తరబడి ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. వర్షాకాలం ఆరంభం నాటికే సమస్యలు పరిష్కారం జరగాలని ఇందుకు ఆయా శాఖలు ఏ విధంగా ప్రయత్నిస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖలతో హైడ్రా సమన్వయంగా పని చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెట్లు విరిగిపడి రహదారులపై ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ ఎంసీ యూబీడీ విభాగం ముందుగానే వాటిని గుర్తించి పరిష్కరించాలని కోరారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా : నగరంలో ఉన్న జలాశయాల్లో నీటి నిలువలను తగ్గించి ఉంచేలా ఇరిగేషన్ విభాగం చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే వరద నీరు సాఫీగా చెరువుల్లోకి చేరుతుందన్నారు. వరద నివారణ చర్యలు, అత్యవసర వ్యవస్థలపై విస్తృతంగా చర్చించారు. వర్షాకాలం తలెత్తే ట్రాఫిక్ సమస్యలను జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవిస్‌తో పాటు ఆ విభాగం డీసీపీలు, ఏసీపీలు వివరించారు. పోలీసు స్టేషన్‌కు అనుసంధానంగా మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు అందుబాటులో ఉంచాలని కోరారు. గతేడాది నగరంలో తలెత్తే సమస్యలపై హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నాలాల విస్తరణ, పూడిక తీత పనులు జరిగిన తీరును తెలిపారు.

# తెలంగాణలో తీవ్రమైన వడగాల్పులు - పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ



**హైదరాబాద్** సూర్యుడు భగభగమంటున్నాడు. ఈ ఎండలకు తెలంగాణ ప్రజలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. మరోవైపు తీవ్రమైన వడగాల్పులతో సతమతమవుతున్నారు.రెడ్ అలర్ట్ జారీ : తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఇవాళ తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, జిల్లాలతో పాటు సిద్దిపేట, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం : క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో నేడు ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.వచ్చే నెల ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం : తెలంగాణ రాష్ట్రంలో శుక్రవారం 10 జిల్లాల్లో ఎండలు తారెత్తించింది. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో 46.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, పెద్దపల్లి జిల్లా రామగుండంలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కాగా, తొమ్మిది జిల్లాల్లోని 46 మండలాల్లో వడగాలులు వీచాయి. ఎక్కువగా మంచిర్యాల జిల్లాలోని 9 మండలాల్లో నమోదయ్యాయి. కాగా కుమురం భీం ఆసిఫాబాద్ 8, పెద్దపల్లి 7, నిర్మల్ 6, మహబూబాబాద్ 3, ఖమ్మం 3, జగిత్యాల 5, సూర్యాపేట 3 ములుగు జిల్లాలోని 2 మండలాల్లో వడగాలులు నమోదయ్యాయి.శనివారం నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం దక్షిణ, ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. జూన్? ఒకటో తేదీ అనంతరం ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వివరించింది.వడదెబ్బతో పలువురు మృతి : తెలంగాణలో ఎండల తీవ్రత కొనసాగుతూ ఉండటంతో ప్రజలు ఉక్కపోతతో సతమతమవుతున్నారు. వివిధ జిల్లాల్లో శుక్రవారం వడదెబ్బతో 9 మంది మృతి చెందారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 4, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2, సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం దెగుల్‌వాడి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు సంగీత (36), సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లో ఉపాధి హామీ కూలీ ఇంద్రసేనారెడ్డి (55), నిజామాబాద్ నగరంలో రాచకొండ రాజు (38) చనిపోయారు.

# భూమి, గాలి, సముద్రంలోనూ భవిష్యత్తులో యుద్ధాలు- ఆపరేషన్ సింధూర్ 2.0కి రెడీ: భారత ఆర్మీ చీఫ్



**న్యూ ఢిల్లీ :** జాతీయ సంకల్పాన్ని కచ్చితత్వంతో, దృఢ నిశ్చయంతో ఎలా వ్యక్తపరచవచ్చో 'ఆపరేషన్ సిందూర్' ఒక ప్రమాణాన్ని నెలకొల్పిందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. రెచ్చ గొట్టే చర్యలకు భారత్ ఇచ్చే ప్రతిస్పందనను ఆపరేషన్ సిందూర్ నిర్వచించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని ఖడక్‌వాస్లాలోని ఎన్‌డీఏలో జరిగిన 150వ కోర్సు పాసింగ్ అవు ట్ పరేడ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.''ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. తాత్కాలికంగా ఘర్ష ణలు ఆగిపోయాయి. ఒకవేళ ఆపరేషన్ సిం ధూర్ 2.0 జరిగితే దానికోసం దేశ త్రివిధ దళా లు పూర్తిగా సన్నద్ధమవుతున్నాయి. ప్రస్తుతం, మేము త్రివిధ దళాల మధ్య సమన్వయాన్ని పెంచుకోవడం, తదుపరి యుద్ధానికి సన్నద్ధం కావడంపై దృష్టి సారిస్తున్నాం. యుద్ధభూమి 24 గంటలూ పారదర్శకంగా ఉంటుంది. ప్రతి కదలిక అవతలి వారికి తెలిసిపోతుంది. అం దువల్ల దళాల మోహరింపు, వినియోగం, సరి హద్దు ప్రాంతాల్లోని దేశ సైనికులను, పౌరులను రక్షించడానికి అవసరమైన రక్షణ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. నేటి యుద్ధాలు సరిహద్దుల నుంచి రావు. ఆపరేషన్ సిందూర్ దేశ సంకల్పాన్ని, క్రమబద్ధమైన, కచ్చితమైన, ప్రయోజనాత్మకమైన ప్రతిస్పందనను అందించడంలో సాయుధ దళాల సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఈ ఆపరేషన్ సమీకృత ప్రణాళిక, రియల్ టైమ్ ఇంటెలిజెన్స్, కచ్చితమైన లక్ష్య నిర్దేశం, పటిష్టమైన రక్షణ, సురక్షితమైన కమ్యూనికేషన్లు, వివిధ రంగాల మధ్య సమన్వయం ప్రాముఖ్యతను తెలియజేసింది.-- జనరల్ ఉపేంద్ర ద్వివేది, భారత ఆర్మీ చీఫ్'భూమి, గాలి, సముద్రంలోనూ భవిష్యత్తులో యుద్ధాలు'భవిష్యత్ సంఘర్షణలు కేవలం సంప్రదాయ యుద్ధభూములకే పరిమితం కావని ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అభిప్రాయపడ్డారు. భూమి, గాలి, సముద్రం, అంతరిక్షం, సైబర్, విద్యుదయస్కాంత రంగాలలో కూడా యుద్ధాలు జరుగుతాయన్నారు. ఈ మార్పుల పట్ల భారత సైన్యానికి పూర్తి అవగాహన ఉందని స్పష్టం చేశారు. పరివర్తన దశాబ్దంలో భాగంగా తాము భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే శక్తిగా రూపాంతరం చెందుతున్నామని వెల్లడించారు. ఇందులో యువతరం పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. ప్రతి జవాన్‌కు డ్రోన్ నడపడం తెలిసి ఉండాలని, అందుకు సంబంధించిన శిక్షణ అకాడమీ లలో, ట్రైనింగ్ సెంటర్లలో ఇస్తారని తెలిపారు. తాను గతేడాది డిసెంబర్‌లో ఎన్‌డీఏకి వచ్చిన పుడు ఆర్మీ శిక్షణా బృందానికి వ్యక్తిగతంగా 4-6 పెద్ద డ్రోన్‌లు, సిమ్యులేటర్లను అందించానని గుర్తు చేసుకున్నారు. ఎందుకంటే క్యాడెట్లు ఇక్కడి నుంచి యుద్ధభూమికి వెళ్లినప్పుడు అక్కడ చాలా డ్రోన్‌లు ఉంటాయని, ఈ నైపుణ్యం నేర్చుకోకపోతే వాటిని అర్థం చేసుకోవడం వారికి చాలా కష్టమవుతుందన్నారు. సైనిక రంగంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుంది : ఆర్మీ చీఫ్అలాగే సైనిక రంగంలో ఏఐ ప్రాధాన్యతను ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వివరించారు. "కృత్రిమ మేధ ఎందుకు అవసరమో పరిశీలిద్దాం. నియంత్రణకు మించిన వనరులు ఉన్నప్పుడు వాటన్నింటినీ ఒకేసారి నిర్వహించలేం. రెండోది పరిశీలించడం (అబ్జర్వ్), దిశానిర్దేశం చేయడం (ఓరియంట్), నిర్ణయించడం (డిసైడ్), చర్య తీసుకోవడం (యాక్ట్ ) అనే ఓఓడీఏ సైకిల్ ఉంది. ఒకటి కంటే ఎక్కువ సైకిల్స్ ఒకేసారి పనిచేస్తున్నప్పుడు మీరు ఎలా స్పందిస్తారు?. అందువల్ల యుద్ధ వేగం చాలా ఎక్కువగా ఉన్నప్పుడు త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడానికి మీ వనరులలోనే అదనపు మద్దతు అవసరం. ఈ ప్రత్యేక మనకు ఎస్-ఎల్ఎంలు, ఎల్ఎల్ఎంలు ఉన్నా యి. ఈ రెండూ మనం వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడతాయి. వనరుల హేతుబద్ధీకరణ, వినియోగం వంటివి నేటి ప్రపంచంలో చాలా వేగంగా జరుగుతున్నాయి. యుద్ధంలో అనేక డ్రోన్లను వాడుతున్నారు. అందుకే డ్రోన్లను ఎదుర్కొనే పరికరాలు అవసరం. యుద్ధ భూమిలో ఉన్న వనరులు అపారమైనవి. అటువంటి వనరులను నిర్వహించడానికి మీకు ఒక రకమైన ఆటోమేషన్ అవసరం. అందుకే సైనిక రంగంలో కృత్రిమ మేధ చాలా కీలక పాత్ర పోషిస్తుంది." అని ద్వివేది అభిప్రాయపడ్డారు. "నేషనల్ డిఫెన్స్ అకాడమీ 150వ కోర్సు పాసింగ్ అవుట్ పరేడ్‌కు సమీక్షా అధికారిగా ఈ రోజు ఇక్కడ ఉండటం నాకు గర్వంగా ఉంది. ప్రగాఢమైన వ్యక్తిగత భావోద్వేగాన్ని కలిగిస్తోంది. ఈ రోజు 18 మంది మహిళా క్యాడెట్లతో సహా 353 మంది క్యాడెట్లు ఈ గొప్ప సంస్థ నుంచి ఉత్తీర్ణులయ్యారు. ఇది అకాడమీకి, సాయుధ దళాలకు, దేశానికి అపురూపమైన క్షణం. మీరు ఆర్మీ యూనిఫాం ధరించడానికి సిద్ధమవుతుండగా, నేను నా యూనిఫాం తీసివేయడానికి సిద్ధమవుతున్నాను. నేను మీకు కచ్చితంగా చెప్పగలను. మీరు ఇక్కడ ప్రారంభించేది శాశ్వతంగా నిలిచిపోతుంది. ఎన్‌డీఏ కోర్సులో ఉత్తీర్ణులైన 12 మిత్ర విదేశాలకు చెందిన 24 మంది క్యాడెట్లకు అభినందనలు. మీరు విభిన్న నేలల నుంచి వచ్చారు. కానీ ఒకే నేల, ఒకే విలువలతో ఇక్కడి నుంచి వెళ్తున్నారు. " అని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు.

# మండుటెండలో నిరాహార దీక్ష ప్రారంభించిన మనోజ్ జారంగే



**ముంబై:** మరాఠా కోటా కార్యకర్త మనోజ్ జారంగే పాటిల్ మరోసారి నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. మహారాష్ట్రలోని జల్నా జిల్లా అంతర్వాలి సరతి గ్రామంలో మండుటెండల మధ్య ఆయన శనివారంనాడు నిరసన దీక్షకు కూర్చున్నారు. ఆయన చేసిన డిమాండ్లపై మహారాష్ట్ర ప్రభుత్వం చర్చలు సాగిస్తుండటంతో పాటు వాటిని సానుకూలంగా పరిశీలించగలమని శుక్రవారం రాత్రి హామీ ఇచ్చింది. అయినప్పటికీ తమకిచ్చిన హామీల అమలులో ఎడతెరిపి లేకుండా జాప్యం జరుగుతూ వస్తోందంటూ ఆయన దీక్షకు దిగారు. అంతర్వాలి సరతి గ్రామానికి చేరుకున్న జలవనరుల శాఖ మంత్రి రాధాకృష్ణన్ విఖే-పాటిల్ నిరసన దీక్షను విరమించాల్సిందిగా మనోజ్ జారంగేను కోరారు. కీలక డిమాండ్లు నెరవేర్చేందుకు మరింత సమయం ఇవ్వాలని ప్రభుత్వం తరఫున ఆయన కోరడంతో తొలి విడత చర్చలు విఫలమయ్యాయి. దీంతో మంచినీళ్లు, ఆహారం లేకుండా, మండుటెండను కూడా లెక్కచేయకుండా బహిరంగ ప్రదేశంలో జారంగే నిరసన దీక్షకు దిగారు. నిరసన ప్రదేశాన్ని ఎండ, ప్రమాదాల నుంచి రక్షణనిచ్చే ప్రదేశానికి మార్చాలని మంత్రి చేసిన విజ్ఞప్తిని కూడా ఆయన తోసిపుచ్చారు. గత ఏడాది ముంబై ఆజాద్ మైదానంలో నిరాహార దీక్ష సందర్భంగా తనకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుండటంపై మనోజ్ జారంగే అసంతృప్తితో ఉన్నారు. మరాఠా రిజర్వేషన్ ప్రక్రియ కింద కుంబి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని ఆయన ప్రశ్నించారు. నెలలోగా సతారా గెజిట్‌ను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కుల సర్టిఫికెట్, ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు నిరాకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# సోనియా గాంధీ కంటికి శస్త్రచికిత్స



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ కంటికి ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. ఈ సర్జరీ నుంచి కోలుకున్న సోనియా గాంధీ తాజాగా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. న్యూఢిల్లీలోని తన నివాసమైన10 జన్‌పథ్‌కు చేరుకున్నారు. కొద్ది రోజులుగా సోనియా అనారోగ్యంపై చాలా ప్రచారం జరిగింది. ఆమెకు ఏమైంది అనే విషయంలో ఎలాంటి ప్రకటనా రాలేదు. ఇదే సమయంలో ఇటీవల న్యూఢిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో చేరినట్లు ప్రచారం జరిగింది. ఆమె తనయుడు రాహుల్ గాంధీ కూడా సోనియా గాంధీని ఆస్పత్రిలో కలిసి వచ్చారు. అయితే, సోనియా గాంధీకి కంటి ఆపరేషన్ జరిగినట్లు తాజాగా వెల్లడైంది. ఈ ఆపరేషన్ తర్వాత కొద్ది రోజులపాటు ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నారు. ఆమె పూర్తిగా కోలుకున్న తర్వాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. సోనియా చాలాకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.

# రాజస్థాన్‌లో ఇసుక తుపాన్ బీభత్సం పట్టపగలే చిమ్మచీకట్లు!



**రాజస్థాన్:** రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం సృష్టించింది. చురు, బికనేర్ ప్రాంతాలను ఇసుక తుపాను అతలాకుతలం చేసింది. సునామీ తరహాలో భారీ ఈదురు గాలులతో నివాస ప్రాంతాలను ఇసుక ముంచెత్తింది. ఇసుక తుపానుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుపాను ధాటికి పట్టపగలే చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది. రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో వాతావరణం అకస్మాత్తుగా మారిపోయింది. ఆకాశాన్ని భారీ ధూళి మేఘాలు కమ్మేయడంతో పట్టపగలే రాత్రిని తలపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భయంకరమైన ఇసుక తు ఫాను విరుచుకుపడింది. సుడిగాలిలా చెలరేగిన భారీ ధూళి మేఘాలు ఆకాశాన్ని పూర్తిగా కప్పేశాయి. విపరీతమైన వేగంతో గాలులు వీయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని పరిస్థితి నెలకొనడంతో వాహనాలు హెడ్‌లైట్ల సాయంతో మెల్లగా కదిలాయి. ఇసుక తుపానుకు స్థానిక మార్కెట్లలో గందరగోళం నెలకొంది. బలమైన గాలులు, ఇసుక తుపాన్ నుంచి రక్షించుకునేందుకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకరోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని ు పరుగులు తీశారు. ఈ భీకర గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు, కరెంటు స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది. దట్టమైన ఇసుక తుఫాను, భారీ వర్షం కారణంగా స్థానికుల రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సర్దార్‌షహర్ ప్రాంతంలో ధూళి మేఘాల తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఆకాశాన్ని ఇసుక మేఘాలు పూర్తిగా కమ్మేయడంతో, పట్టపగలే దట్టమైన చీకట్లు అలుముకున్న దృశ్యాలు చూపరులను భయాందోళనలకు గురిచేశాయి.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ జూన్3న ప్రమాణస్వీకారం



**కర్ణాటక :** తదుపరి సీఎంగా డీకే శివకుమార్ పేరు ఖరారైంది. జూన్ 3న లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ శనివారం తెలిపారు. వాస్తవానికి ఈ సాయంత్రం 4 గంటలకు జరగనున్న కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం (సీఎల్‌పీ) జరగనుంది. అయితే అందుకు ముందే ఈ కీలక ప్రకటన రావడం గమనార్హం. కాగా, డీకే శివకుమార్ ఈ రోజు ఉదయం లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే, గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఆదివారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్యటనకు హాజరుకావాల్సి ఉంది. ఇందుకోసం ఆయన ఈ రోజే బెంగళూరు వెళ్తున్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే, సీఎల్పీ సమావేశానికి ముందే డీకే ఆయనతో భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మంత్రివర్గంలో సిద్ధరామయ్య కొడుకుశివకువార్ సీఎం అయ్యాక, కొత్త మంత్రి వర్గంలో సిద్ధరామయ్య కుమారుడికి చోటు దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎందకంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం ఢిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య, కొత్త క్యాబినెట్‌లో తన తరఫున మంత్రుల జాబితాను పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ పరిశీలన కోసం అందించారు. అందులోనూ తన కుమారుడు, ఎమ్మెల్సీ డాక్టర్ యతీంద్రకు ఉపముఖ్యమంత్రి పదవితోపాటు, కీలక శాఖలు కేటాయించాలని ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, సిద్ధరామయ్య ప్రభుత్వంలోని మంత్రుల్లో దాదాపు సగం మందికి కొత్త మంత్రివర్గంలో చోటు దక్కకపోవచ్చని సమాచారం. సీఎం మార్పు వల్ల నో యూజ్కర్ణాటక కాంగ్రెస్? సర్కార్?పై బీజేపీ ఎంపీ, మాజీ సీఎం బసవరాజ్? బొమ్మై శనివారం విమర్శల వర్షం కురిపించారు. కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. అసలు రాష్ట్రంలో అర్థవంతమైన మార్పు వచ్చే అవకాశమే లేదని అభిప్రాయప డ్డారు. ప్రస్తుతం కర్ణాటక భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. సరైన పాలన లేకపోవడం, అభివృద్ధి శూన్యం కావడం వల్ల ప్రజల్లో, ముఖ్యంగా ఓబీసీ సామాజిక వర్గంలో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. వారి అసంతృప్తి భవిష్యత్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని జోస్యం చెప్పారు.''ప్రస్తుతం రాష్ట్రం భారీ రుణాల భారంతో కొట్టుమిట్టాడుతోంది. సుపరిపాలన, అభివృద్ధి లేక ప్రజల్లో నైరాశ్యం అలముకుంది. ప్రజలు, ప్రత్యేకించి ఓబీసీ వర్గం నిరంతరం నిరాశకు గురవుతున్నారు. అది ప్రభావం వచ్చే ఎన్నికల్లో కనిపిస్తుంది" అని బొమ్మై హెచ్చరించారు. సిద్ధరామయ్య మే 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కర్ణాటక కాంగ్రెస్?లో నాయకత్వ మార్పు, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తరుణంలో బొమ్మై ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్‌ంద్ గెహ్లోత్ ఆమోదించడంతో పాటు మంత్రిమండలిని కూడా రద్దు చేశారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు సిద్ధరామయ్యను ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరారు. కాగా సాయంత్రం జరగనున్న సీఎల్?పీ సమావేశంలో డీకే శివకుమాం?ను లాంఛనగా ముఖ్యమంత్రిగా ఎన్నుకునే అవకాశం కనిపిస్తోంది. ఇది కాస్త సజావుగా సాగితే, ఆ తర్వాత రాజ్యసభ నామినేషన్లు, ఎమ్మెల్సీ పదవులతో సహా కీలక నియామకాలను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

# ఉగ్ర కుట్ర భగ్నం.. పాక్ ఐఎస్ఐతో సంబంధాలున్న 9 మంది అరెస్టు



**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు. వారి నుంచి పలు ఆయుధాలను చేసుకున్నామని చెప్పారు. అణు కేంద్రాలు, ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, పవర్‌ప్లాంట్ వంటి కీలకమౌలిక వసతులను ఈ ఉగ్రవాదులు టార్గెట్ చేశారని పోలీసులు తెలిపారు. భద్రతా దళాలను కూడా వారు టార్గెట్ చేసే యోచనలో ఉన్నారని అన్నారు. ఉగ్రమూకపై గత కొంతకాలంగా నిఘా పెట్టి తాజాగా అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ కుట్రలో పాక్ పాత్ర ఏ మేరకు ఉందీ అనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. నిధులు ఎవరు ఇస్తున్నారో? ఈ ముఠాకు విదేశీ హ్యాండ్లర్లు ఎవరో? తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

# యూపీ విద్యుత్ వినియోగదారులకు షాక్.



**లక్నో:** ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ ధరలు పెంచింది. ఇంధన సర్దుబాటు ఛార్జీ విధానం కింద అదనపు సర్‌ఛార్జ్ విధించాలని ఉత్తర ప్రదేశ్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్ణయించింది. దీంతో జూన్ నెల నుంచి కరెంట్ బిల్లులు పది శాతం మేర పెరుగనున్నాయి. విద్యుత్ పంపిణీ సంస్థలకు పెరిగిన ఇంధనం, విద్యుత్ కొనుగోలు ఖర్చులను భర్తీ చేయడానికి అదనపు సర్‌ఛార్జ్ విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఇంధన సర్దుబాటు ఛార్జ్ విధానం ద్వారా ఇంధన ఖర్చులు, విద్యుత్ కొనుగోలు వ్యయాలలో వచ్చే హెచ్చుతగ్గులను వినియోగదారుల నుంచి తిరిగి రాబట్టుకోనున్నట్లు వివరించారు. కాగా, ఇంధన సర్దుబాటు ఛార్జీ విధానం కింద అదనపు సర్‌ఛార్జ్ విధించనుండటంతో ఉత్తర ప్రదేశ్‌లోని విద్యుత్ వినియోగదారులు అధిక విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో జూన్ నెల నుంచి కరెంట్ బిల్లులు సుమారు పది శాతం మేర పెరుగనున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులపై ఆర్థిక భారం పడనున్నది.

# భారత పర్యటనలో ట్రంప్ కూతురు



**న్యూ ఢిల్లీ :** భారత పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ, శనివారం చారిత్రాత్మక తాజ్ మహల్‌ను సందర్శించారు. భర్త మైఖేల్ బౌలోస్‌తో కలిసి, సుమారు గంట సేపు ఆ కట్టడాన్ని సందర్శించారని అధికారులు తెలిపారు. ఆ సమయంలో ఆ కట్టడాన్ని ఆసక్తిక రంగా వీక్షిస్తూ ప్రాంగణంలోని వివిధ ప్రదేశాల్లో ఫొటోలు దిగారు. అంతేకాకుండా, తాజ్‌మహల్ కట్టడం, దాని చరిత్ర, వాస్తుశిల్పంపై ఎంతో ఆసక్తి చూపారని, నిర్మాణం గురించి అనేక ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారని టూరిస్ట్ గైడ్ రమేశ్ దివాన్ తెలిపారు. స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించి న టిఫనీదిల్లీ పర్యటనలో భాగంగా ప్రఖ్యాత స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని టిఫనీ సందర్శించారు. ఆలయంలోని శిల్పకళను ఆసక్తిగా తిలకించారు. అలాగే, ఆలయం ఆవరణలోని 108 అడుగుల నీలకంఠ్ వర్ణీ విగ్రహాన్ని సందర్శించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ పర్యటన గురించి ఎక్స్‌లో వేదికగా పోస్ట్ చేశారు. అందులో అక్షరధామ్ ఆలయ సందర్శనలో తన అనుభవాలు అద్భుతమని అభివర్ణించారు. "సంస్కృతి, వారసత్వాన్ని అన్వేషించిన ఒక అందమైన రోజు" అని టిఫనీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, టిఫనీ పర్యటన వేళ భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ కూడా స్పందించారు. భారత్ పర్యటనకు వచ్చిన టిఫనీ, ఆమె భర్తకు స్వాగతమంటూ ఎక్స్? వేదికగా పోస్ట్? చేశారు. నిఘా పటిష్ఠఇదిలా ఉండగా, టిఫనీ, ఆమె భర్త శనివారం ప్రత్యేక విమానంలో ఆగ్రాలోని ఖేరియా విమానాశ్రయానికి చేరుకుతరం వీరిద్దరూ రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కు వెళ్లారు. ఈ నేపథ్యంలో అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. టిఫనీ సందర్శన నేపథ్యంలో ఒక అమెరికా బృందం ఆగ్రాలో మకాం వేసినట్లు తెలిసింది. అంతేకాదు, టిఫనీ, ఆమె భర్త ఆగ్రా పర్యటన నేఫథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు అధికారులు. ట్రంప్ రెండో భార్య మార్లా కుమార్తె అయిన టిఫనీ భారత్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి కాదు. 2018 ట్రంప్ భారత పర్యటనలో ఉన్నప్పుడు ఆయనతో పాటు టిఫనీ కూడా భారత్‌కు వచ్చారు.

# జనాభా కాదు..మౌలిక వసతులు ఆలోచించండి !

దేశంలో ప్రస్తుతం ఉన్న జనాభాకే సరైన మౌలిక సదుపయాలు లేవు. విద్య,వైద్యం అందించే స్థితిలో ప్రభుత్వాలు లేవు. అలాగే నిత్యావసరాలు అందడం లేదు. ఉండడానికి ఇల్లు లేదు. దేశంలో అత్యధిక జనాభాకు కనీస గూడు కూడా కరువే. ఘనత వహించిన పాలకుల తీరు కారణంగా ప్రజలు నానా అగచాట్లు పడుతున్నా పాలకులకు పట్టింపు లేదు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా, వాటిని సకాలంలో సేకరించే యంత్రాంగం లేదు. ఉన్న జనాభాను పనులకు ఉపయోగించుకునే తెలివి లేకుండా పోయింది. ఇదంతా కూడా కేవలం వ్యవస్థాగత లోపంతో పాటు, పాలకులకు చిత్తశుద్ది లేకపోవడం, పరిపాలనానుభం లేకపోవడం ప్రధాన కారణంగా చూడాలి. ఇలాంటి సమయంలో ఈ మధ్య ఎపి సిఎం చంద్రబాబు పిల్లలను కనండి.. డబ్బులు పడేస్తాను అంటూ ప్రచారంతో ఊదరగొడుతున్నారు. తను ఒక్క కొడుకునే కన్నాడు. తన కొడుకు లోకేశ్ కూడా ఒక్క పిల్లాడిని కని మిన్నకున్నారు. చంద్రబాబు పిలుపు ఇంటికి పనికిరాదా అన్నది చెప్పాలి. కనీస మౌలిక వసతులు కల్పించేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారా అన్నది చెప్పాలి. ఇవేవీ కల్పించ కుండా పిల్లలను కని పడేసతే వారికి తిండి,బట్ట, చదువుసంధ్యా, వైద్యం ఎవరు అందిస్తారో చెప్పాలి. ఇందుకు గ్యారెంటీ ఇవ్వగలరా అన్నది చెప్పాలి. ఇప్పుడున్న పిల్లలకు ఈ రకమైన వసతులు కల్పించడానికి ఏం చేస్తున్నారో చంద్రబాబుతో సహా పాలకులంతా ప్రకటించాలి. దేశాన్ని అభివృద్ది వైపు తీసుకుని వెళ్లే బదులు ఇలా తిరోగమనం వైపు తీసుకుని వెళ్లే యత్నంలో రాజకీయ కోణం తప్ప మరోటి లేదు. జనాభా నియంత్రణ లేకపోవడంతో దేశంపై ఎంతగా భారం పడుఉతందో చెప్పడం లేదు. ప్రజలు త్యాగాలు చేస్తుంటే... నాయకులు భోగాలు అనుభవిస్తున్నారు. కేవలం సీట్లు పెంచుకోవడం అన్న ధ్యాస తప్ప మరోటి లేదు. జనాభా పెరిగితే రేపటి అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లలో కోత ఉండదన్న దురుద్దేశం ఇందులో దాగి ఉందనడంలో సందేహం లేదు. దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గిన కారణంగా నియోజక వర్గాల పునర్విభజన జరిగితే, నష్టపోతాం కనుక జనాభాను పెంచాల్సి ఉందని,అందుకు మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలని చంద్రబాబు నాయుడు సెలవిచ్చారు. ఎక్కడకు వెళ్లినా , కార్యక్రమం ఏదైనా జనాభా పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చబుతున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కనే మహిళలకు, పిల్లలకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించారు. మూడవ సంతానానికి రూ.30 వేలు, నాల్గవ సంతానానికి రూ.40 వేలు నగదు సహాయం చేస్తామని, ఆర్థికాభివృద్ధి బాగుంటే మరింత ఎక్కువ ఇవ్వడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. అసలు ఈ పిల్లలను కనడానికి కనీసం ఆస్పత్రి సౌకర్యాలు లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. ముందుగా ఆయా గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా రావడం లేదు. ఎవరి ప్రయోజనాల కోసం మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలో చెప్పాలి. పిల్లను కనడం వల్ల వచ్చే సౌలభ్యం ఏమిటో చెప్పాలి. ఈ ప్రోత్సాహకాలు ప్రకటించడం ద్వారా గ్రామీణ మహిళల కుటుంబాల్లో డబ్బు కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఈ విషయం చంద్రబాబు గ్రహించినట్లు లేదు.ప్రోత్సాహకాలు మాత్రమే మహిళలు ఆరోగ్యంగా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి, పిల్లలు సురక్షితమైన వాతావరణంలో పెరగడానికి అవకాశాలు కల్పిస్తాయని భరోసా ఇవ్వగలరా అన్నది చెప్పాలి. కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రామికులను సరఫరా చేయడానికి, మహిళలను ఇంటికి పరిమితం చేయడానికి మాత్రమే ఇది ఉపయోగ పడుతుంది. దేశ జనాభా ఇప్పటికే విపరీతంగా పెరిగింది. బాల్యం అంతా వెట్టిలో సాగుతోంది.

జనాభా పెరుగు దల దేశంలో అసమానతలను పెంచింది. నిరుద్యోగం, ద్రవ్యో ల్బణం, అభద్రత, హింస, అత్యాచారాలు, అశాంతి పెరిగినట్లుగా అన్ని గణాంకాలు, నివేదికలు తెలియచేస్తున్నాయి. మహిళల విద్య, ఉపాధి, పౌష్టికతకు సంబంధించిన అంశాలలో వెనకబడుతున్నాం. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని సూచించడం ద్వారా గ్రామీణ కుటుంబాల్లో భారం మోపడం తప్ప మరోటి కాదు. పిల్లను కనడానికి సరైన ఆస్పత్రులు లేవు. పెంచడానికి సరైన భద్రత లేదు. పెంచిన తరవాత చదివించేం దుకు సరైన పాఠశాలలు లేవు. వారిని సమర్థులైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అనువైన వాతావరణం లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే మహిళలు పిల్లల్ని కనే క్రమంలో శారీరక, మానసిక మార్పులు, ఒత్తిళ్లకు లోనుకావాల్సి ఉంటుంది. వాటిని అధిగమించడానికి అవసరమైన వైద్యం ఎక్కువ శాతం మహిళలకు అందుబాటులో లేదు. మరీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన మహిళలకు ఇలాంటి సమస్య ఎక్కువ. డోలీ లేకుండా గర్భిణిని తరలించే సౌకర్యం కల్పించని పాలకులు ఇఇ గుర్తుకు రావడం లేదు. సమాజంలో మార్పులు వస్తున్నా, ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగినా ఇంకా మహిళలు అణచివేతకు గురవుతున్నారు. 21 ఏళ్లు నిండినప్పటి నుంచి మహిళల మీదపెళ్లి ఒత్తడి పెరుగుతంది. పెళ్లి అయితే పిల్లలను కనమని ఒత్తిడి కుటుంబ సభ్యుల నుంచి ఉంటుంది. ఇక ప్రోత్సాహకాలు ఇస్తున్నారంటే ఆ ఒత్తిడి మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే చాలా మంది మహిళలు కెరీర్, కుటుంబం రెండింటిని బ్యాలెన్స్ చేసుకోవడంలో అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారు. వెనకటికి లాగా ఉమ్మడి కుటుంబాలు లేవు. నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ప్రభుత్వ అజమాయిషీలో తీసుకుని రావడంపై ముందుగా పాలకలు దృష్టి సారించాలి. ఇస్తామన్న ప్రోత్సాహక డబ్బు ఇందు కోసం వెచ్చించాలి. అందరూ ఉపాధిని హక్కుగా పొందగలిగేలా పరిస్తితిని సృష్టించాలి. స్కూళ్లతో పాటు ఆటస్థలాలు, పార్కులు, సాంస్కృతిక వికాసం కోసం లైబ్రరీలు, పాటలు, డాన్సులు నేర్పే సంస్థలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. అప్పుడు జనాభా నియంత్రణను ఎవ్వరు కూడా పాటించరు.

## ఆందోళనకరంగా నకిలీ నోట్ల చలామణి




**- ఆర్‌బిఐ నివేదికలో పలు అంశాలు వెల్లడి**

**ముంబయి,మే30:** దేశంలో నకిలీ నోట్ల అంతకంతకూ పెరిగిపోతున్నాయి. దర్యాప్తు అధికారుల సోదాల్లో పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ పట్టుబడుతుండటమే ఇందుకు నిదర్శనం. బ్యాంకింగ్ వ్యవస్థలో నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు 2025-26లో 5.7 శాతం పెరిగిందని భారత రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. దీనికి ఆన్‌లైన లేదా కరెన్సీ రహిత ప్రవాహం పెరగాలని సూచిస్తున్నారు. నోట్ల రద్దు చేసినా నకిలీ నోట్ల ముద్రణ ఆగడం లేదని తెలుస్తోంది. ప్రధానంగా ముఖ విలువ రూ.200, రూ.500 ఉన్న నోట్లే ఇందులో ఎక్కువగా వుంటున్నాయని తెలిపింది. 2025-26లో మొత్తంగా నకిలీ నోట్ల సంఖ్య 2,29,746కి పెరిగిందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 2,17,396గా వుందని ఆర్ బి ఐ తన వార్షిక నివేదికలో పేర్కొంది. 2024-25లో నకిలీ రూ.500 నోట్లు 20.5 శాతం పెరిగాయి. అంతకు ముందు 1,17,722 గుర్తించగా, తర్వాత ఆ సంఖ్య 1,41,907కి చేరింది. అలాగే రూ.20 ముఖ విలువ ఉండే నోట్లు నకిలీ చలామణి కూడా బాగా పెరిగిందని ఆ నివేదిక తెలిపింది. ఏడాది క్రితం 253 నోట్లు బయటపడగా అవి 47.4శాతం పెరిగి 373కి చేరాయి.200 నకిలీ నోట్ల సంఖ్య తగ్గింది. 2024 -25లో 32,600 వుండగా, 2025-26లో 30,591కి పడిపోయింది. అలాగే వంద నోట్ల నకిలీ కూడా తగ్గింది. 51,069 నుండి 45,621కి పడిపోయింది. రూ.50నోట్లు నకిలీ కూడా 12,015 నుండి 10,274కి తగ్గింది.2 వేల నోట్లు చలామణి నుండి ఉపసం హరించడంతో వాటి నకిలీ దాదాపు పడిపోయిందని చెప్ప వచ్చు. అంతకుముందు ఏడాదిలో 3508 బయటపడగా, 2025-26లో ఈ సంఖ్య 824కి తగ్గిపోయింది. ఆర్ బి ఐలో 2.4శాతం అంటే 5,412 నకిలీ నోట్లు కనుగొనగా ఇతర బ్యాంకు ల్లో మొత్తంగా 97.6శాతం అంటే 2,24,334 నోట్లు కనుగొ న్నారని నివేదిక పేర్కొంది. ఇంకా పోలీసులు, ఇతర ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నవి ఇందులో కలపలేదని తెలిపింది. పాడైపో యిన నోట్లను తీసివేయడం బాగా తగ్గిందని నివే దిక పేర్కొంది. 2025-26లో ఈ సంఖ్య 1.72లక్షల నోట్లుగా వుండగా అంతకుముందు ఏడాది ఈ సంఖ్య 2.38 లక్షలుగా వుంది.

## ఐపిఎల్‌లో అరుదైన ఘనత

**• వరుసగా రెండుసార్లు**

**హిట్ వికెట్‌గా సాయిసుదర్శన్**




**చండీఘడ్,మే30:** ఐపీఎల్-2026 సీజన్‌లో రెండుసార్లు సాయిసుదర్శన్ హిట్ వికెట్‌గా వెనుతిరిగాడు. వరుస రెండు మ్యాచుల్లో ఇది జరిగింది. బెంగుళూరు, గుజరాత్‌లతో జరిగిన మ్యచ్‌లలో సాయిసుదర్శన్ హిట్ వికెట్‌గా వెనుతిరిగాడు. ఇకపోతే క్వాలిఫయర్-2లో గుజరాత్ టైటాన్స్ మరోసారి సత్తాచాటింది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 215 పరుగుల భారీ లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి ఛేదించి, బెంగళూరుతో తుదిపోరుకు అర్హత సాధించింది. అయితే.. ఈ మ్యాచ్‌లో జీటీ ఓపెనర్ సాయి సుదర్శన్ ఔటైన తీరే చర్చనీయాంశమవుతోంది. బ్రిజేష్ శర్మ బౌలింగ్‌లో థర్డ్‌మ్యాన్ వైపు బౌండరీ కొట్టిన అనంతరం అతడి చేతిలోని బ్యాట్ జారి నేరుగా వికెట్లను తాకడంతో హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. అంతకుముందు క్వాలిఫయర్-1లో జరిగిన మ్యాచ్‌లోనూ ఆర్సీబీపై ఇదే తరహాలో ఔటయ్యాడు. దీంతో ఐపీఎల్‌లో వరుసగా 2 ఇన్నింగ్స్‌ల్లో హిట్ వికెట్‌గా వెనుదిరిగిన తొలి బ్యాటర్‌గా కోరుకుని రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు సాయి సుదర్శన్. మ్యాచ్ అనంతరం తాను ఔటైన తీరుపై సాయి సుదర్శన్‌కు ఓ ప్రశ్నకు అతడు సరదాగా స్పందించాడు. 'ఇకపై బ్యాట్ చేతికి అతుక్కుని ఉండేలా గ్రిప్ టెక్నిక్‌లు ఏవైనా ఉన్నాయేమో ప్రయత్నించాలి' అని నవ్వుతూ సమాధానమిచ్చాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో ఇన్నింగ్స్ ఆరంభించిన సాయి సుదర్శన్.. తొలి వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్ చరిత్రలో ఏ వికెట్‌కైనా ఇదే అత్యధికం. గతంలో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున మైక్ హస్సీ, మురళీ విజయ్ 159 పరుగులు జోడించగా.. ఆ రికార్డును వీరు అధిగమించారు. అంతేకాకుండా గిల్-సుదర్శన్ జోడీ మరో ఘనతనూ సొంతం చేసుకుంది. టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధికంగా 100కు పైగా భాగస్వామ్యాలు నెలకొల్పిన జోడీగా అవతరించింది. వీరిరువురూ 11 సెంచరీ భాగస్వామ్యాలతో.. క్రిస్ గేల్-కోహ్లీ, బాబర్ ఆజమ్-మహ్మద్ రిజ్వాన్, డివిలియర్స్-కోహ్లీ జోడీలను వెనక్కి నెట్టారు. క మ్యాచ్ విషయానికొస్తే.. 215 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో గిల్(53 బంతుల్లో 104) అద్భుత శతకంతో మెరిశాడు. మరోవైపు సాయి సుదర్శన్ 32 బంతుల్లో 58 పరుగులతో చెలరేగాడు. వీరి దూకుడుకు రాజస్థాన్ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. జీటీ చరిత్రలో ఇదే అత్యధిక లక్ష్య ఛేదన కావడం విశేషం. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆర్ఆర్ 20 ఓవర్లలో 214/6 పరుగులు చేసింది. 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 47 బంతుల్లో 96 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆకట్టుకోగా.. రవీంద్ర జడేజా 45 పరుగులతో రాణించాడు.

## బంగారానికి తగ్గుతున్న డిమాండ్




**- మరోమారు స్వల్పంగా తగ్గిన ధరలు**

**ముంబయి,మే30:** దేశంలో బంగారానికి డిమాండ్ భారీగా పడిపోయింది. పసిడి విక్రయాలు 70 శాతం తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,640 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,44,500 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,18,230 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. శనివారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ. 600.. 22 క్యారెట్ల బంగారంపై రూ. 550 .. 18 క్యారెట్ల బంగారంపై రూ. 450 తగ్గింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,040 రూపాయల వద్ద.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,43,950 రూపాయల వద్ద.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,17,780 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

## డేటా వెనుక కనిపించని జీవితాలు



కరుణమ్మది (అసలు పేరు కాదు) రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లింగంపల్లి. 2006లో ఆమె కుటుంబం 'ఇందిరమ్మ ఇల్లు మొదలెట్టింది. ఇంటికి దశలవారీగా రూ.31,200 సాయం, ఉపాధి హామీపథకం కింద 40 పనిదినాలు వాడుకుంటే వేతనం అందిస్తానని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఎస్సీ కమ్యూనిటీకి చెందిన ఆమె కుటుంబం ఇంటికి పునాదులేసుకుంది. కానీ సగం పూర్తికాకముందే అప్పు చేయాల్సిన స్థితికి నెట్టబడింది.2007 జనవరిలో కరుణమ్మను కలిసినప్పుడు- పొదుపు సంఘానికి రూ.19,150 చెల్లించాల్సివుందని తెలిపింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత, 2026 మార్చిలో ఆమెను మరోసారికలిశాను. ఇల్లు చూపిస్తూ 'కూలోల్లను పెట్టలా. మేమే కష్టపడ్డం అన్నది. 2010 నాటికి ఇంటినిర్మాణం పూర్తయింది. అదనంగా రూ.80 వేల వరకూ ఖర్చయింది. అప్పు తీర్చడానికి ఆమె భర్తఎడ్లు అమ్మేశాడు. ఇంటిపై 'ఉపాధి పనిదినాలు వాడుకున్న తమ కుటుంబానికి వేతనం కూడాచెల్లించలేదని వాళ్లబ్బాయి చెప్పాడు. దళితవాడకు చెందిన మరో మహిళ కూడా తమకు కూలి అందలేదని తెలిపింది. కొన్నేళ్ల కిందట పని ప్రదేశంలో కరుణమ్మ గాయపడింది. గడ్డపార తాకడంతో రూ.1500 వరకూ ఖర్చయింది. 'గవర్నమెంటు దవాఖానకి పోయిన పైసలొస్తయని. రెండుమార్లు మండలాఫీసుకి తిరిగిన. బిల్లు ఇయ్యలె. చెయ్యి నుంచి పెట్టుకున్న.వారం పని మానేసిన అని తెలిపింది. కోలుకున్నాక ఆమె పనికి పోయింది, కానీ అప్పటికే 'పని బంద్ చేసిన్రు. 'ఇక్కడ భూముల్లేక రైతులు పని చెప్తలేరు. రెండేళ్ల సంది పని చేయల. ఎన్నడూ వందరోజులుచేయలే అని చెప్పింది కరుణమ్మ. కానీ గత ఆర్థిక సంవత్సరంలో ఆమె వంద పనిదినాలూ వాడుకున్నదని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. వాటి ప్రకారం లింగంపల్లిలో వంద రోజులుపూర్తి చేసిన 24 కుటుంబాల్లో నాలుగు ఎస్సీ కమ్యూనిటీకి చెందినవి. కానీ ఎస్సీ కుటుంబాల్లో ఎవ్వరూ వంద రోజులు చేయలేదంటున్నారు ఫీల్డ్ అసిస్టెంట్. అధికారిక గణాంకాలకూ అసలు పరిస్థితులకూ మధ్య పొంతన లేదు.?బకాయి రాలేదు...వ్యక్తిగత పనుల్లో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం (నరేగా) మార్గదర్శకాలు చెబుతున్నాయి. అయితే, రాణి కథ వాటి అమలుతీరులోని అంతరాలను బయటపెడుతోంది. ఆమె కుటుంబం ఉపాధి పథకం కింద మరుగుదొడ్డికట్టించుకుంది. 'మూడు నాలుగు ఏళ్లయినా బకాయి రాలేదు. ఆరు వేల రూపాయలు రావాలి.అడిగి అడిగి ఊరుకున్నం' అంటుంది రాణి.2009 మార్చి 2013 ఫిబ్రవరి మధ్య రాణి కుటుంబం సగటున ఏడాదికి 53 పనిదినాలు వాడుకున్నట్టు జాబ్ కార్డు నమోదులు చూపిస్తున్నాయి.

ఆదివారం, మే 31, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఈ ప్రత్యేక తిథుల్లో చేయాల్సిన, చేయకూడని పనులు ఇవే!



తెలుగు పంచాంగం ప్రకారం మే 17 నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అవుతుంది. ప్రతి సంవత్సరంలో 12 నెలలు ఉంటే ఈ సంవత్సరంలో మాత్రం 13 నెలలు ఉండటం విశేషం. సాధారణంగా అధిక మాసంలో శుభకార్యాలు నిషిద్ధం అయినప్పటికీ కొన్ని వైదిక పరమైన కార్యక్రమాలు జరుపుకోవచ్చని పండితులు చెబుతున్నారు. అయితే అధిక జ్యేష్ఠంలో కూడా కొన్ని ప్రత్యేక తిథులు ఉంటాయి. శాస్త్రం సమ్మతించిన కొన్ని శుభకార్యాలు కూడా చేసుకోవచ్చు.

అధిక జ్యేష్ఠంలో పుణ్య తిథులు

మే 17, ఆదివారం, అధిక జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి: ఈ రోజు నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అవుతుంది.మే 18, సోమవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ విదియ: చంద్రోదయం. అధిక మాసంలో వచ్చే తొలి చంద్రోదయం. ఈ రోజు సాయంత్రం మనః కారకుడైన చంద్రుని నెలవంకను దర్శించడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ రోజు చంద్రుని ధ్యానించడం వలన శుభాలు చేకూరుతాయి.

మే 22, శుక్రవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ షష్టి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణమే 23, శనివారం, అధిక జ్యేష్ఠ శుద్ధ సప్తమి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణ, బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మే 25, సోమవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ నవమి/దశమి: రోహిణి కార్తె ప్రారంభం

మే 27, బుధవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో గరుడోత్సవం, మూడేళ్లకు ఒకసారి మాత్రమే వచ్చే పద్మిని ఏకాదశి

మే 28, గురువారం, అధిక జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి/త్రయోదశి: హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం, ధ్వజారోహణం, పక్ష ప్రదోషంమే 29, శుక్రవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి: కర్తరి త్యాగంమే 31, ఆదివారం, అధిక జ్యేష్ఠ పౌర్ణమి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి చక్రస్నానం, ధ్వజావరోహణం, బ్రహ్మోత్సవాలు సమాప్తం.జూన్ 1, సోమవారం అధిక జ్యేష్ఠ బహుళ పాడ్యమి: హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి గరుడోత్సవంజూన్ 2, మంగళవారం అధిక జ్యేష్ఠ బహుళ విదియ: యమునా నది పుష్కరాలు ప్రారంభం, ఆది పుష్కరాలు

జూన్ 4, గురువారం అధిక జ్యేష్ఠ బహుళ చవితి: సంకష్టహర చవితి

చవితి: సంకష్టహర చవితి

జూన్ 5, శుక్రవారం అధిక జ్యేష్ఠ బహుళ పంచమి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం, హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి చక్రస్నానం, బ్రహ్మోత్సవాలు ముగింపు, ధ్వజావరోహణం

జూన్ 8, సోమవారం, అధిక జ్యేష్ఠ బహుళ అష్టమి: మృగశిర కార్తె ప్రారంభం

జూన్ 11, గురువారం, అధిక జ్యేష్ఠ బహుళ ఏకాదశి: సర్వ ఏకాదశి

జూన్ 12, శుక్రవారం, అధిక జ్యేష్ఠ బహుళ ద్వాదశి/త్రయోదశి: పక్ష ప్రదోషం

జూన్ 13, శనివారం, అధిక జ్యేష్ఠ బహుళ త్రయోదశి/చతుర్దశి: శని త్రయోదశి, మాస శివరాత్రిజూన్ 15, సోమవారం, అధిక జ్యేష్ఠ బహుళ అమావాస్య: సోమవతి అమావాస్య ఈ రోజుతో అధిక జ్యేష్ఠం సమాప్తమవుతుంది.

అధిక మాసంలో ఏవి చేయవచ్చు? ఏవి చేయకూడదు?అధిక మాసంలో వివాహాలు, గృహప్రవేశాలు, నామకరణ వేడుకలు, శంకుస్థాపనలు, ఉపనయనాలు, అన్నప్రాశను, నూతన వ్యాపార ప్రారంభాలు, అక్షరాభ్యాసాలు, పిల్లలకు చెవులు కుట్టించడం వంటి శుభకార్యాలు నిర్వహించకూడదు. శ్రీమంతం వేడుకలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించవచ్చు.విష్ణువు ఆరాధనప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఏర్పడే ఈ అధిక మాసానికి శ్రీ మహావిష్ణువు అధిపతి కావున ఈ అధిక మాసం సమయంలో శ్రీ మహావిష్ణువును భక్తితో పూజించిన వారికి ధనధాన్యాలకు, అష్టైశ్వర్యాలకు కొరత ఉండదని స్వయంగా శ్రీ మహావిష్ణువే వరం ఇచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. అలాగే ఈ మాసంలో చేసే జపతపాలకు, పితృ కార్యాలకు, దానధర్మాలు అధిక ఫలం ఉంటుందని శాస్త్ర వచనం. రానున్న అధిక మాసంలో శాస్త్రం సూచిన విధంగా పుణ్య తిథులు ఆచరిస్తూ శ్రీ మహా విష్ణువును పూజిస్తూ సకల సౌభాగ్యాలు పొందుదాం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత ం విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# బిర్లా మందిర్‌కు 50 ఏళ్లు పూర్తి- హుస్సేన్ సాగర్ ఒడ్డున వెన్నెలలా మెరిసే ఆలయ విశేషాలివే!



తెల్లని పాలరాతి మందిరంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరుని దర్శనం పాలకడలిలో శేషతల్పంపై శయనించే శ్రీ మహావిష్ణువును తలపిస్తుంది. హుస్సేన్ సాగర్ ఒడ్డున వెలసిన ఈ బిర్లామందిర్ భాగ్యనగరానికి తలమానికంగా నిలుస్తోంది. అతి ప్రాచీనమైన ఈ ఆలయం ఈ ఏడాదితో 50 వసంతాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకొంటున్న నేపథ్యంలో బిర్లా మందిర్ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**బిర్లా మందిర్!**

హైదరాబాదుకు వచ్చినవారు బిర్లామందిర్ చూడకుండా వెనుతిరిగి వెళ్లరు! నిజానికి ఇది ఒక ఆలయం మాత్రమే కాదు భాగ్యనగర ప్రజల భావోద్వేగం. పగటిపూట చూస్తే పండువెన్నెలను తలపిస్తూ, మూర్తీభవించిన వెన్నెల రాశిలా దర్శనమిచ్చే బిర్లామందిర్ రాత్రి వేళ మిరుమిట్లు గొలిపే విద్యుద్దీప కాంతులతో అబ్బురపరుస్తుంది. ఇక్కడ ఆలయ విశేషాలు తెలుసుకునే ముందు అసలు భాగ్యనగరంలో బిర్లామందిర్ రూపుదిద్దుకోవడం వెనుక ఉన్న చరిత్ర గురించి తెలుసుకుందాం.

**బిర్లామందిర్ చరిత్ర**

ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతూ ప్రసిద్ధి చెందిన హిందుస్థాన్ ఛారిటీ ట్రస్ట్ దేశవ్యాప్తంగా బాలాజీ ఆలయాలు నిర్మించాలనే సత్సంకల్పంతో బిర్లా ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ విధంగా బిర్లా ఫౌండేషన్ దేశవ్యాప్తంగా పలు ప్రదేశాల్లో దాదాపు 35 బాలాజీ ఆలయాలను నిర్మించింది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ ఆలయాల్లో మొదటిది దేశ దిల్లీలో ఉంటే, రెండోది మన భాగ్యనగరంలో ఉండడం మన భాగ్యం!

**నగరం నడిబొడ్డున**

హైదరాబాద్ నగరం నడిబొడ్డున 280 అడుగుల ఎత్తున ఉన్న కాలాపహాడ్ అనే కొండపైన 1966లో బిర్లామందిర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే ఆలయ నిర్మాణం పూర్తి కావడానికి దాదాపు 10 సంవత్సరాల సుదీర్ఘ సమయం పట్టింది. అచ్చమైన, స్వచ్ఛమైన పాలరాతితో నిర్మించిన బిర్లామందిర్ నిర్మాణంలో సుమారు 2 వేల టన్నుల పాలరాతి వాడారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. పాలరాతికి ప్రసిద్ధి చెందిన రాజస్థాన్ నుంచి వచ్చిన పలరాతితోనే మొత్తం ఆలయాన్ని నిర్మించారు.మూలవిరాట్ దివ్య విగ్రహం రూపుదిద్దుకుంది ఇలాబిర్లామందిర్ గర్భాలయంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి విగహాన్ని చూస్తే తిరుమల వెంకన్నను దర్శించిన అనుభూతి కలుగుతుంది. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో దొరికే నల్లరాతి శిలతో, ప్రసిద్ధ శిల్పకళా నిపుణుడు గణపతి స్థపతి స్వామివారి దివ్య విగ్రహాన్ని తయారు చేయడం విశేషం. జీవకళ ఉట్టిపడేలా దర్శనమిచ్చే శ్రీనివాసుని విగ్రహం తయారీకి, ఆలయ నిర్మాణానికి సుమారు 10 సంవత్సరాల సమయం పట్టింది. 1976 లో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అమృత హస్తాల మీదుగా స్వామి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. ఆనాటి నుంచి ఎందరో భక్తులు బిర్లామందిర్ సందర్శించి తరిస్తున్నారు.

ఉత్తర దక్షిణాది మేలు కలయికతో నిర్మాణశైలి

బిర్లామందిర్ ఆలయ నిర్మాణ శైలి ఉత్తర దక్షిణ ఆలయ నిర్మాణాల శైలి మేళవింపుతో కనిపిస్తుంది. ఆలయ రాజగోపురం, గరుడ మందిరం తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణశైలిని పోలివుంటే, ముఖ మండపం, మధ్య మండపం, విమాన గోపురం పూరి జగన్నాథ స్వామి ఆలయ నిర్మాణ శైలిని పోలి ఉండడం విశేషం. మండపం పైకప్పు రాజస్థాన్?లోని మౌంట్ అబూ శిఖరాన్ని తలపిస్తుంది.

**ఆలయ విశేషాలు**

కొండపై వెలసిన శ్రీనివాసుని దర్శించుకోవడానికి మెట్ల మార్గంలో వస్తున్న భక్తులకు ముందుగా శ్రీకృష్ణుని నల్లరాతి విగ్రహం ఆహ్వానం పలుకుతుంది. అలాగే కొంచెం ముందుకు మధ్య మండపం, విమాన గోపురం పూరి వెళ్లగానే గణపతి, శివపార్వతుల ఉపాలయాలు దర్శనమిస్తాయి.

**స్వయంభు హనుమ**

బిర్లామందిర్ ఆలయ నిర్మాణం సమయంలో ఈ ప్రాంతంలో లభించిన హనుమ విగ్రహాన్ని అలాగే ఇక్కడ ప్రతిష్ఠించారు. అందుకే ఇక్కడ హనుమను స్వయంభువుగా కొలుస్తారు.

**శ్రీనివాసుని దివ్య దర్శనం**

ప్రకృతి అందాలు తిలకిస్తూ పాలరాతి మెట్లు ఎక్కి జయ విజయులను దాటుకుని గర్భాలయంలో వెలసిన శ్రీనివాసుని దర్శించగానే భక్తులు అనిర్వచనీయమైన దివ్యానుభూతికి లోనవుతారు. దాదాపు 11 అడుగుల నిలువెత్తు విగ్రహంగా, నుదుట వజ్రాన్ని ధరించిన వేంకటేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు. స్వామికి ఇరువైపులా ఆండాళ్, పద్మావతి దేవి కొలువై ఉండగా స్వామికి ఎదురుగా ముకుళిత హస్తాలతో గరుడుడు దర్శనమిస్తాడు. ప్రధాన ఆలయానికి ఎదురుగా 45 అడుగుల ధ్వజస్తంభం, ఆలయ గోడలపై రామాయణ, మహాభారత ఘట్టాలకు సంబంధించిన చిత్రాలు దర్శించుకోవచ్చు.

**పూజోత్సవాలు**


బిర్లామందిర్?లో పూజలన్నీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా జరుగుతాయి. ఉదయాన్నే స్వామికి సుప్రభాత సేవతో మొదలయ్యే పూజలు రాత్రి ఏకాంతసేవతో ముగుస్తాయి. ప్రతి శుక్రవారం అభిషేకం, ఆశ్వయుజ మాసంలో బ్రహ్మోత్సవాలు తిరుమల తరహాలో నిర్వహిస్తారు. ప్రతి మాసంలో వచ్చే స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక వైకుంఠ ఏకాదశి, జన్మాష్టమి వంటి పర్వదినాలు విశేషంగా జరుపుతారు.భక్తుల పేరిట పూజలు జరపని ఏకైక ఆలయంబిర్లామందిర్ నిర్మించినప్పటి నుంచి ఇప్పటి వరకు భక్తుల పేరిట ఎలాంటి అర్చనలు, పూజలు జరపలేదు. రోజూ స్వామికి చేసే సేవలన్నీ లోకకల్యాణం కోసమేనని, ఆలయ నిర్మాణం నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోందని అర్చకులు చెబుతారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఆలయాన్ని నిర్మించిన బిర్లా కుటుంబీకుల పేరుమీద కూడా ఈ 50 ఏళ్లలో ఒక్కరోజు కూడా పూజ చేయలేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఉత్సవప్రియుడైన శ్రీనివాసుడు తాను జరిపించుకునే ఉత్సవాలని లోకకల్యాణం కోసమే కాబట్టి ఇక భక్తుల పేరిట ప్రత్యేక పూజలు అవసరం లేదని అంటారు.

భాగ్యనగరంలోని నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయాన్ని భక్తులు తరచుగా దర్శిస్తుంటారు. బిర్లామందిర్ ఇక్కడ ఉండడం భాగ్యనగర వాసుల భాగ్యం. మనం కూడా వీలున్నప్పుడు బిర్లామందిర్ సందర్శించి ఆధ్యాత్మిక ప్రశాంతత పొందుదాం.

**ఓం నమో వేంకటేశాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఎండ నుంచి రక్షణ పొందాలంటే - ఎలాంటి రంగు దుస్తులు ధరించాలి



ఓ వైపు ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు వేడి, ఉక్కపోతతో సతమతమవుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో బయటికి వెళ్లినప్పుడు ఎండ తీవ్రత చర్మంపై పడకుండా సన్?స్క్రీన్ లోషన్లు రాసుకుంటాం. అయితే, ఇదొక్కటే సరిపోదంటున్నారు నిపుణులు. అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా ఉండాలంటే వేసుకునే దుస్తులు కూడా ముఖ్యమేనంటున్నారు. ఈ క్రమంలో సరైన ఫ్యాబ్రిక్, ఎంచుకునే రంగులను పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. మరి, ఎండ నుంచి రక్షణ పొందాలంటే ఎలాంటి దుస్తులు ధరించాలో ఇప్పుడు తెలుసుకుందాం!ఖూఫీ క్లాతింగ్ అంటే? : సూర్యకాంతి నుంచి అతినీలలోహిత కిరణాలు (ఖఎ-ఝఎం) చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా, చర్మం కందిపోవడం, నల్ల మచ్చలు, ముడతలు లాంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకే, వీటన్నింటి నుంచి రక్షణ పొందాలంటే.. సరైన దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో యూవీ కిరణాల నుంచి రక్షణ ఇచ్చే 'యూపీఎఫ్ క్లాతింగ్'ని ఎంచుకోవాలని సలహా ఇస్తున్నారు.అంటే, మనం ఎండ నుంచి రక్షణ పొందడానికి స్ఫాఖీ 30ం రేటింగ్ ఉన్న సన్?స్క్రీన్ లోషన్లు ఎలా ఎంచుకుంటామో.. అదే విధంగా ఖూఖీం50 రేటింగ్ ఉన్న ఫ్యాబ్రిక్స్ ధరించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ఈ తరహా దుస్తులు మార్కెట్లో దొరకుతాయట. ఇవి 98 శాతం ఖఎ కిరణాలు చర్మానికి తాకకుండా అడ్డుకుంటాయని పలు అధ్యయనాల్లో తేలింది. ఇవి సింథటిక్ మైక్రో పాలియెస్టర్, నైలాన్, వెదురు, కాటన్, లినెన్ వంటి ఫ్యాబ్రిక్స్?తో తయారవుతాయంటున్నారు నిపుణులు. అలాగే, వీటిలోనూ అతినీల లోహిత కిరణాల్ని బ్లాక్ చేసే డై లతోనూ రంగులద్దినవి దొరుకుతాయని తెలియజేస్తున్నారు. కాబట్టి, ఎక్కువగా ఎండలో గడిపేవారు ఈ తరహా దుస్తుల్ని ఎంచుకుంటే ఎండ నుంచి రక్షణ పొందవచ్చుని వివరిస్తున్నారు.దుస్తులు ఇలా : ఎండ, ఖఎ నుంచి రక్షణ పొందాలంటే.. మనం డ్రెస్సింగ్ చేసుకొనే క్రమంలోనూ పలు జాగ్రత్తలు తీసుకోవాలనినిపుణులు సూచిస్తున్నారు పొడవాటి డ్రస్సులు : చాలామంది ఉక్కపోతగా ఉందని పల్చటి దుస్తులు ధరిస్తుంటారు. కానీ, అతినీలలోహిత కిరణాల నుంచి రక్షణ పొందాలంటే కాస్త మందంగా ఉన్న దుస్తులు ధరించడం, శరీరమంతా కవరయ్యేలా పొడవాటి డ్రస్సులు ఎంచుకోవాలంటున్నారు నిపుణులు. అవసరమైతే చేతులు పూర్తిగా కవరయ్యేలా పొడవాటి చేతులున్న జాకెట్ వేసుకోవడం, హై-కా లర్ డ్రస్సులు వంటివి ఎంచుకోవాలంట న్నారు.ఓవర్?సైజ్డ్ : ప్రస్తుతం స్లీవ్?లెస్ వేసుకున్నా, పై నుంచి ఓవర్?సైజ్డ్? షర్ట్స్, ష్రగ్స్ వంటివి జతచేస్తే ఎండ నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే, శరీరానికి గాలి కూడా తగులుతుందని అంటున్నారు.పాతబడిన దుస్తులు : కొంతమంది పాతబడిన, రంగు వెలిసిపోయిన దుస్తుల్ని పదేపదే ధరిస్తుంటారు. ఇలాంటిటి వాటిని పక్కన పెట్టేయాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఎక్కువ సార్లు ధరించడం వల్ల వీటి నాణ్యత తగ్గిపోతుందని, తద్వారా యూవీ కిరణాలు పరివర్తనం చేయలేవని పేర్కొంటున్నారు.ముదురు రంగులే కానీ : ఖఎ కిరణాలు చర్మంపై పడకుండా చేయడంలో దుస్తుల రంగులు కూడా కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు. అయితే, చాలామంది ముదురు రంగు దుస్తులు ఎండను గ్రహించి చర్మానికి చేటు చేస్తాయని చెబుతున్నారు. కానీ, ముదురు రంగుల వల్లే ఎండ నుంచి రక్షణ పొందవచ్చని తెలియజేస్తున్నారు. అదెలాగంటే, ముదురు రంగులు ఖఎ కిరణాల్ని శోషించుకొని.. అవి చర్మంపై పడకుండా అడ్డుకుంటాయని పేర్కొంటున్నారు. అందుకే, నలుపు, ముదురు నీలం, ముదురు ఎరుపు వంటి రంగులు ఈ కాలానికి చక్కగా నప్పుతాయంటున్నారు. అలాగే, ఇందులోనూ కాస్త మందంగా ఉన్న కాటన్, సింథటిక్ దుస్తులు ఎంచుకోవడం మేలట. సూర్యరశ్మి నుంచి లేత రంగుల కంటే ముదురు రంగులు ఎక్కువ రక్షణను అందిస్తాయని వీటితో పాటు నిడివి ఎక్కువగా ఉన్న మందపాటి టోపీలు, సన్?గ్లాసెస్ వంటివి ఈ కాలంలో ఖఎ కిరణాల నుంచి రక్షణ కల్పిస్తాయని ఔపేర్కొంది. కాబట్టి, డ్రెస్సింగ్, యాక్సెసరీస్ విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. తద్వారా ఎండ వల్ల చర్మంపై ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్త పడచ్చని సలహా ఇస్తున్నారు.

# ఈ మొక్కలతో ఇల్లు చల్లగా ఉంటుందట - మీరూ ఇలా ట్రై చేసి చూడండి!



ఇప్పుడు బయట ఎండ మండిపోతోంది. ఇంట్లోనూ ఉక్కపోత తప్పట్లేదు. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి ఏసీలను తెగ వాడేస్తున్నాం. అలా వాడటం అనేక ఆరోగ్య సమస్యలకు కారణం కావొచ్చుంటున్నారు నిపుణులు. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే కొన్ని రకాల మొక్కల్ని పెంచుకుంటే గాలి శుద్ధి, ఆహ్లాదకర వాతావరణంతో పాటు చల్లగా కూడా ఉంటుందని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎలాంటి పెంచుకుంటే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!కలబంద : ఎండా కాలంలో ఇంట్లో కలబంద మొక్కలు పెంపకం ప్రయోజనకరంగా ఉంటుంది. కేశ సంరక్షణకు, చర్మ సౌందర్యానికి ఉపయోగపడే కలబంద. గది ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడంలోనూ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.స్నేక్ ప్లాంట్ : ఈ మొక్కలు కాంతి తక్కువ ఉన్న పరిస్థితుల్లోనూ పెరుగుతాయి. కాలుష్యాన్ని తొలగించి గాలి తాజాగా, చల్లగా ఉండేలా చేస్తాయి.మీ ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారా? - మీరు ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే!బేబీ రబ్బర్ : ఇంట్లో పెంచుకునే అందమైన మొక్కల్లో బేబీ రబ్బర్ ఒకటి. ఈ మొక్కలు గాలిలో టాక్సిన్లను తొలగించి, నాణ్యతను మెరుగుపరిచి వాతావరణాన్ని చల్లగా ఉంచుతాయి. చిన్నగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ఇంట్లో ఎక్కడైనా సులభంగా పెంచుకోవచ్చు. రోజూ నీరు పోయాల్సిన అవసరం లేదు. 2010లో టెక్సాస్ ఎ అండ్ ఎం యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, బేబీ రబ్బరు మొక్కలు కార్బన్?డయాక్సైడ్ స్థాయిలను తగ్గించడంలో, ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఇంట్లో ఉండే పచ్చని మొక్కలను చూడడం వల్ల కంటికి ప్రశాంతత కలిగి మనసు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఈ మొక్కల్ని వారంలో నాలుగు రోజులు ఇంట్లో, రెండు రోజులు ఆరు బయట పెడితే ఎక్కువ కాలం ఉంటాయి. - ఎం. శ్రీధర్, ఉద్యాన శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్ ఫైకస్ : దీన్ని చిన్నపాటి కుండీ లేదా తొట్టెలో ఇంట్లోనే పెంచుకోవచ్చు. ఈ మొక్క గాలిని శుద్ధి చేస్తుంది. ఫార్మాల్డి హైడ్, బెంజీన్, ట్రైక్లోర్ ఎథిలీన్ వంటి గాలిలోని కాలుష్యాలను తొలగించడంతో పాటు వేడిని తగ్గించడంలో సాయపడుతుంది.లెమన్?గ్రాస్ : ఆక్సిజన్?తో పాటు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్పగా పని చేస్తాయి. ఇవి గాలిని శుద్ధిచేసి పరిసరాలు తాజాగా ఉండేందుకు తోడ్పడతాయి. ఫెర్న్ : ఎండాకాలంలో ఇంటిని చల్లగా ఉంచగల మొక్క ఇది. నిండా ఆకులతో కనువిందు చేసే ఫెర్న్ గాలిలో తేమను నిలిపే గుణం కలిగి ఉంటుంది. గాలిలోని కార్బన్?డయాక్సైడ్?ను గ్రహించి ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది. ఇంట్లో గాలి నాణ్యతను [illegible] సహాయపడుతుంది.స్నేక్ ప్లాంట్ : ఈ మొక్కలు ఫార్మాల్డి హైడ్, బెంజీన్ వంటి టాక్సిన్లను తొలగించడంతో ఇంట్లో గాలి శుభ్రపడుతుంది. ఇది రాత్రిపూట ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.స్పైడర్ ప్లాంట్ : గాలిలో ఉండే కార్బన్?డయాక్సైడ్, ఫార్మాల్డి హైడ్?లను తొలగించడంలో స్పైడర్ ప్లాంట్?లు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి గాలిలో తేమను జోడించి ఇల్లంతా చల్లగా ఉండేలా చేస్తాయట.తులసి : తులసి ఇంట్లోని కార్బన్?డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికరమైన కాలుష్య కారకాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది రోజులో సుమారు 20 గంటల వరకు ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.

# అమ్మ చరణధూళి బిడ్డలం మంజుల పత్తిపాటి



**శ్రీకాకుళం, మే 30:** నీ పాద ధూళి పుప్పొడి రేణువులం మేము..!నీ కరుణామృత సింధు తరంగములం మేము..! నీ కరస్పర్శ సౌభాగ్యమున సవరం చేసి... మలిన చిత్తాంబుజమున మణిదీపమై వెలుగు తల్లి..!దేహమే దేవాలయమని వేదం గానమాడగా...దేహాన్నే భారమని భావించి తిరుగుతున్నాం..!అంతరాలయంలో కొలువైన దేవుణ్ణి మరచి... అలంకారాల గర్భంలో ఆత్మను దాచుకున్నాం..!ప్రేమయే పరమపదమని నీ పలుకులు పలికినా... పగలనే పూజించి ద్వేషాన్ని హృదయంలో నిలిపుకున్నాం..! కరుణయే కైలాసమని నీ చూపులు బోధించినా... కఠినత్వపు శిలలతో మనసును ముసుగు చేసుకున్నాం..!నీ దయా జలధార ఒక చుక్క తాకగానే...ఎండిన ఆశల నేలలో ఆనంద మొగ్గలు తొడిగెను..! నీ నామస్మరణ ఒకసారి పలికగానే...అజ్ఞానాంధకార గుహలలో జ్ఞానసూర్యుడు ఉదయించెను..!తల్లి...! నీ పాదసేవలో పర్యావరణ పరిరక్షణ పూజగా మారాలి..!నీ ఆశీస్సులతో ఆరోగ్య జీవనం యోగంగా వికసించాలి..!ప్రకృతి, ప్రాణం, పరమాత్మ --- ఈ త్రివేణి సంగమమే జీవన సార్థకత అని చెప్పిన మంజుల పత్తిపాటి కలం భక్తి పుష్పాంజలి సమర్పించే.

**రచన: మంజుల పత్తిపాటిమాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం**

# సంతవురిటి పదోతరగతి ఉత్తీర్ణులతో విజ్ఞాన యాత్ర





**శ్రీకాకుళం, మే 30:** సంతవురిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులతో విజ్ఞాన విహార వినోద యాత్ర చేపట్టినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటరావు తెలిపారు. గతనెల విడుదలైన పదోతరగతి ఫలితాల్లో 500 పైబడి మార్కులు సాధించిన మర్రి మోహిత, సి.హెచ్. రోహిత్, చింత బాషా, కరగాన మణికంఠ, డి. భాను ప్రసాద్, చింత బాలాజీ, నల్లి దుర్గాప్రసాద్, పాలవలస సంతోష్, పెద్దింటి మురళీబాబు, కరణం హరితేజ, సుంకరి ధనలక్ష్మి, పోతురాజు కిరణ్, లాబాన రాఘవలు తమ పాఠశాలకు ఎంతో గర్వకారణంగా నిలిచారని ఆయన కొనియాడారు.?విద్యార్థులను మరింతగా ప్రోత్సహించేందుకు వారిని విశాఖపట్నంలోని ఆర్కే బీచ్, ఫిషింగ్ హార్బర్, ఎయిర్క్రాఫ్ట్ (ఎయిరోప్లేన్) మ్యూజియం, ఉడా పార్క్, కైలాసగిరి, జంతుప్రదర్శన శాల, ఇస్కాన్ టెంపుల్, రిషికొండ బీచ్, వేంకటేశ్వర ఆలయం మున్నగు పర్యాటక క్షేత్రాలకు తీసుకుని వెళ్లామన్నారు. ఆయా ప్రాంతాల విశేషాలతో కూడిన చరిత్రను విద్యార్థులు స్వయంగా తెలుసుకునేలా అభ్యసనం గావించామని వెంకటరావు తెలిపారు.?పాఠశాల సహోపాధ్యా యులు సి.హెచ్. కమలాకర్ మాట్లాడుతూ.. ఈ పర్యాటక ప్రాంతాల సందర్శన ద్వారా బాలబాలికలంతా మిక్కిలి విషయ పరిజ్ఞానాన్ని పొందారని, అలాగే ప్రస్తుత పదోతరగతి విద్యార్థుల్లో పట్టుదలతో చదవాలన్న ఒక ఆరోగ్యకరమైన సంకేతాన్ని పంపినట్లైందని అన్నారు.?ప్రథమ శ్రేణిలో నిలిచిన విద్యార్థులకు ఇలా విజ్ఞాన యాత్రను చేపట్టడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయులు దాలినాయుడు, వార్డెన్ కి.అప్పారావు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, బోధనేతర సిబ్బందిని వారు అభినందించారు.

# మండుటెండల్లో కూలీలకు ఊరట

**- పాత రెడ్డిగూడెంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ**



**అశ్వారావుపేట, మే 30:**తీవ్రమైన వేసవి ఎండలను సైతం లెక్కచేయకుండా బతుకుదెరువు కోసం కష్టపడుతున్న గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు అశ్వారావుపేట మండలం పాత రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం అండగా నిలిచింది. శనివారం మండల పరిధిలోని పాత రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల బండారుగుంపు గ్రామం వద్ద ఉపాధి హామీ పనులు చేసుకుంటున్న కూలీల వద్దకు ఉప సర్పంచ్ ఉమ్మల దుర్గారెడ్డి, గ్రామపంచాయతీ కమిటీ అధ్యక్షులు చిప్పల కొమ్మిరెడ్డి స్వయంగా వెళ్లారు. మండుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీల దాహార్తిని తీర్చడానికి వారికి ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

?ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామపంచాయతీ కమిటీ అధ్యక్షులు చిప్పల కొమ్మిరెడ్డి, ఉప సర్పంచ్ ఉమ్మల దుర్గారెడ్డి మాట్లాడుతూ.. వేసవి కాలంలో ఉపాధి కూలీలు తమ ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగినన్ని నీళ్లు తాగుతూ, సురక్షితంగా ఉండాలన్నారు. సమయపాలన పాటిస్తూ, ఎండ ముదరక ముందే పనులను సజావుగా పూర్తి చేసుకోవాలని వారు కూలీలకు దిశానిర్దేశం చేశారు. మండుటెండల్లో తమను పరామర్శించి మజ్జిగ ప్యాకెట్లు అందించడంపై కూలీలు హర్షం వ్యక్తం చేస్తూ, పంచాయతీ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

?ఈ సేవా కార్యక్రమంలో వార్డు సభ్యులు చిప్పల సూర్యకాంతం, నారం నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది మడివి వెంకటేష్, ఉమ్మల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కూలీల మేటు చిప్పల యశోద, ఉమ్మల పొట్టెమ్మ, చిప్పల వెంకన్న బాబు, బైట్ గోపాలరావు, ఆదిలక్ష్మి, కూరం వాణి, నారం ప్రసాద్తో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమాన్ని ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్ ,మే 30:** రాష్ట్రంలోని రైతులకు సమయానుకూల వాతావరణ సమాచారం, శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా చేపట్టిన 'తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం' ను రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు శనివారం అధికారికంగా ప్రారంభించారు.

?తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా (డీఐఎల్ ఇండియా), ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా, ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది.

?ఈ సందర్భంగా ఎవిడెన్స్ యాక్షన్ సంస్థ కంట్రీ డైరెక్టర్ శ్రీ అంకుర్ గార్గ్ న్యూఢిల్లీ నుండి జూమ్ ద్వారా పాల్గొని, తమ సంస్థ రైతుల కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను మంత్రి వారికి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది తెలంగాణ రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి, ప్రత్యేకంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి భవిష్యత్తులో మరిన్ని సేవలను రైతులకు అందించేందుకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి సవాళ్లుగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఖచ్చితమైన, సమయానుకూల వాతావరణ సమాచారం అందించడం అత్యంత ఆవశ్యకమని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రైతులకు క్షేత్రస్థాయిలో ఉపయోగపడే సూచనలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

?మండలాల వారీగా వర్షపాతం, ఉష్ణోగ్రతలు, వాతావరణ పరిస్థితులు మరియు వ్యవసాయ సూచనలను రైతులకు వాట్సాప్ ద్వారా చేరవేయనున్నట్లు మంత్రి తెలిపారు.


?కృత్రిమ మేధస్సు ఆధారిత వాతావరణ అంచనాలను వినియోగించడం ద్వారా రైతులు సరైన సమయంలో సాగు నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుందని, తద్వారా పంట నష్టాలను తగ్గించి ఉత్పాదకతను పెంచుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆదాయ వృద్ధికి, వాతావరణ అనుకూల వ్యవసాయ విధానాల ప్రోత్సాహానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.?అనంతరం రాబోయే రుతుపవనాలు, వర్షపాత పరిస్థితులకు సంబంధించి తొలి వాతావరణ సూచన సందేశాన్ని మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా వాట్సాప్ ద్వారా రైతులకు పంపించారు... రైతులు నేరుగా వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ సూచనలకు సంబంధించిన ప్రశ్నలను వాయిస్ (ధ్వని) రూపంలో అడిగి సమాధానాలు పొందే విధంగా ఈ వేదికను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే ఈ సేవలను మండల స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు విస్తరించే విధంగా అవసరమైన సాంకేతిక మార్పులు చేపట్టాలని సంస్థ ప్రతినిధులను కోరారు.?ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కే. సురేంద్రమోహన్, ఐఏఎస్, వ్యవసాయ శాఖ సంచాలకులు శ్రీ బి. గోపి, సహకార శాఖ ప్రత్యేక సంచాలకులు శ్రీ రాహుల్ రాజ్, ఐఏఎస్, ఇతర ఉన్నతాధికారులు, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా, ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.?ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కే. సురేంద్రమోహన్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందన్నారు. 'తెలంగాణ రైజింగ్--2047' లక్ష్యాల సాధనలో భాగంగా కృత్రిమ మేధస్సును వినియోగించి రాష్ట్ర రైతులకు వాతావరణ ఆధారిత వ్యవసాయ సేవలను మరింత సమర్థవంతంగా అందించడంతో పాటు సుస్థిర వ్యవసాయాభివృద్ధికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని తెలిపారు.?రాబోయే కాలంలో ఎల్నినో వంటి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ సాగు పద్ధతులను అవలంబించేందుకు రైతులకు ఖచ్చితమైన, సమయానుకూల సమాచారాన్ని అందించే సామర్థ్యం ఈ కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యవస్థకు ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని 'రైతు భరోసా' పోర్టల్లో ఫోన్ నెంబర్ నమోదైన 17 జిల్లాలలోని 304 మండలాలకు చెందిన 15 లక్షల మంది రైతులకు వాట్సాప్ ద్వారా ఈ సమాచారం అందుతుందని ఆయన స్పష్టం చేశారు.

## బసప్ప క్యాంపులో అంగన్వాడీ భవన నిర్మాణానికి తొలి అడుగు



**హైదరాబాద్ ,మే 30:** ఎన్నికల హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్,పిల్లల భవిష్యత్తు కోసం శాశ్వత భవన నిర్మాణానికి ప్రణాళిక,ఐటిసి సహకారంతో త్వరలో నిర్మాణ పనులకు శ్రీకారం,గ్రామాభివృద్ధిలో మరో ముందడుగు వేసిన సారపాక పంచాయతీ
ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న గ్రామ నాయకత్వం
అభివృద్ధి ధ్యేయంగా కార్యచరణ పెట్టుకున్న సర్పంచ్ శివరాం నాయక్

## రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యం కావాలి-కొత్వాల



**పాల్వంచ, మే 30:**భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యాకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని 38వ డివిజన్ (టీచర్స్ కాలనీ), 39వ డివిజన్ (సబ్ స్టేషన్ ఏరియా), 41వ డివిజన్ (బాపూజీ నగర్), 44వ డివిజన్ (శ్రీనగర్ కాలనీ) ప్రాంతాల్లోలి ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలసమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతలు ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని, కాంగ్రెస్ కార్యాకర్తలు, ప్రజలు రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ధ్యేయంగాపని చేస్తున్నారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు పైడిపల్లి జయలక్ష్మి, సీరపు సుగుణ, నూకల సరితా, మాలంపాటి భవిత, దున్నపోతుల మణి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, మాజీ జడ్పీటీసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నూకల రంగారావు, నరహరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, చింతా నాగరాజు, మిరియాల కమలాకర్, గుండు రవి, మిరియాల ధనలక్ష్మి, కొత్తపల్లి సోమయ్య, కటుకూరి శేఖర్, బత్తుల వెంకటేశ్వరరావు, ఆర్గిఫ్ అహ్మద్, వెలదాండి దుర్గాప్రసాద్, జయరాజు, బండి అంజయ్య, కట్టా భద్రయ్య, నికోలస్, ఆకుల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.


# డిజిపిని కలిసిన కూనంనేని

**హైదరాబాద్ ,మే 30:** తెలంగాణ రాష్ట్ర డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సివి



ఆనంద్ ను కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ ఇతర అంశాలపై చర్చించారు. సివి ఆనంద్ పాలనలో పోలీసులు మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించాలని కూనంనేని ఆకాంక్షించారు. కూనంనేని వెంట సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సమితి -సభ్యులు ఎస్ కె జానిమియా తదితరులు ఉన్నారు.

## రాత్రి భోజనం చేశాక కాసేపు నడిస్తే ఎన్నో లాభాలు.. రోజూ చేయాలంటున్న వైద్యులు..



భోజనం చేసిన వెంటనే కొద్దిసేపు నడవడం ఇప్పుడు సోషల్ మీడియాలో ఫార్ట్ వాక్స్ పేరుతో వైరల్ అవుతోంది. అయితే ఇది కొత్త అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత స్వల్పంగా నడవడం జీర్ణక్రియకు చాలా కాలంగా సూచిస్తున్న సరళమైన అలవాట్లలో ఒకటని వివరిస్తున్నారు. ఈ చిన్న నడక కేవలం ఆహారం జీర్ణం కావడానికే కాదు, కడుపులో గ్యాస్, ఉబ్బరం తగ్గించడంలో, మలబద్ధకం తగ్గించడంలో, అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయప డుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. జీర్ణాశయ ఆరోగ్య నిపుణుల ప్రకారం భోజనం చేసిన తర్వాత 5 నుంచి 15 నిమిషాల పాటు నెమ్మదిగా నడవడం వల్ల జీర్ణవ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది. ఇంటి చుట్టూ, ఆఫీస్లో, ట్రెడ్మిల్పై లేదా బయట వీధిలో నెమ్మదిగా నడిచినా సరిపోతుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఈ సమయంలో కఠినమైన వ్యాయామం చేయకుండా సాదాసీదా నడక మాత్రమే చేయాలని సూచిస్తున్నారు.గ్యాస్ బయటకు వెళు _ంది..భోజనం తర్వాత నడక వల్ల ఆహారం పేగుల్లో సులభంగా కదలడంలో సహాయం జరుగుతుంది. దీని వల్ల కడుపులో చిక్కుకుపోయిన గ్యాస్ బయటకు వెళ్లేందుకు అవకాశం ఉండి ఉబ్బరం తగ్గుతుంది. అలాగే పేగుల కదలికలు మెరుగుపడి మల విసర్జన సులభమవుతుంది. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యతో బాధపడేవారికి కూడా ఈ అలవాటు కొంత ఉపశమనం ఇస్తుంది. భోజనం చేసిన వెంటనే పడుకోవడం లేదా కూర్చోవడం కంటే కొద్దిసేపు నడవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి అసౌకర్యం తగ్గుతుంది. ఈ అలవాటులో ప్రత్యేకమైన పరికరాలు, ఖరీదైన ఫిట్నెస్ సామగ్రి అవసరం లేదు. ఎవరైనా సులభంగా రోజువారీ జీవితంలో భాగం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు చేసే వారికి భోజనం తర్వాత చిన్న నడక శరీరానికి చలనం కలిగించి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## జగ్గయ్యపేట హెడ్ వాటర్ వర్క్స్ వద్ద 250 కె.వి. జనరేటర్ ప్రారంభించిన

### ఎమ్మెల్యే & తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా:** జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు నిరంతరాయంగా కృష్ణా నీటి సరఫరా అందించాలనే లక్ష్యంతో జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఏర్పాటు చేసిన 250 కె.వి. సామర్థ్యం గల జనరేటర్‌ను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, వేసవి కాలంలో విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పటికీ పట్టణ ప్రజలకు కృష్ణా నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ 250 కె.వి. జనరేటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జనరేటర్ ద్వారా హెడ్ వాటర్ వర్క్స్‌లోని పంపింగ్ వ్యవస్థ నిరంతరాయంగా పనిచేసి ప్రజలకు సకాలంలో తాగునీరు అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో తాగునీటి సరఫరా అత్యంత కీలకమని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినా కృష్ణా నీటి పంపిణీ వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు ఈ జనరేటర్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ ద్వారా అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు,పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ,ఎల్ఎస్ సీఎస్ సొసైటీ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు,డి.ఈ. శివ కోటేశ్వరరావు,ఏఈ హనుమంతరావు, వార్డు కౌన్సిలర్లు నకిరకంటి వెంకట్, సంగెపు బుజ్జిబాబు, పేరం సైదేశ్వరరావు, కర్ల జోజి, దువ్వల రామకృష్ణ, గింజుపల్లి కృష్ణ, వేదులా పురి సైదా, నోముల రఘు, కుకుట్ల రామలింగేశ్వరరావు, కాంట్రాక్టర్ అట్లూరి వెంకటేశ్వరరావు,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గార్లదిన్నె మండలంలోని మర్తాడు కోటంక గ్రామాల రైతుల సమస్యలు

### అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి ఏ డి సి సి చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి



**అనంతపురం:** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం పర్యటించిన శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి ఉమ్మడి అనంతపురం జిల్లా ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి గార్లదిన్నె మండలం లోని మర్తాడు, కోటంక గ్రామ రైతులు తీవ్ర నీటి ఎద్దడితో భూగర్భజలాలు అడుగంటి చీనీ చెట్లు ఎండిపోయిన నేపథ్యం లో జంట చెరువులకు సాగునీరు అందించేందుకు శాశ్వత పరిష్కార మార్గాలపై క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి విస్తృత పరిశీలన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కూడేరు సమీపం లోని నారాయణరెడ్డిపల్లి వయా ఫారెస్ట్ ప్రాంతం నుంచి రేమాకుల కుంట ద్వారా మర్తాడులోని బ్రాహ్మణపల్లి చెరువుకు నీటిని తరలించే ప్రతిపాదిత మార్గాన్ని అధికార బృందంతో కలిసి పరిశీలించారు. రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే సంకల్పంతో ఫారెస్ట్ ప్రాంతంలో దాదాపు 10 కిలోమీటర్ల మేర ప్రయాణించి, అక్కడి భౌగోళిక పరిస్థితులు, నీటి వనరులు, సహజ జల ప్రవాహ మార్గాలు, చెరువులకు నీటిని తరలించే అవకాశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారూ.ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా సుమారు 7 కిలోమీటర్ల మేర కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని, ఇందుకు సుమారు రూ.2.5 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు ప్రాథమికంగా వివరించారు. ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ .మర్తాడు, కోటంక రైతుల చిరకాలంగా నీటి ఎద్దడితో తో వర్షాభావం వల్ల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్ నేపద్యంలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము, రైతుల కోసం ఎప్పటికీ ఎమ్మెల్యే నేను కలిసి మంత్రికి సమస్యను తెలిపామని అవసరమైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి అయిన తీసుకెళ్ళి కచ్చితంగా రాబోవు రోజుల్లో నీరు తీసుకొచ్చి చెరువులను నింపుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయ కులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి, కార్యదర్శిగా బాబు

- **నూతన కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక**
- **హర్షం వ్యక్తం చేసిన గూడూరు మండల నాయకులు**




**గూడూరు:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్-1938) రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా సంచి చిరంజీవి, రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.కె. బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలో శనివారం నిర్వహించిన ఏపీటీఎఫ్ రాష్ట్ర నూతన కౌన్సిల్ సమావేశంలో రాబోయే రెండేళ్ల కాలానికిగానూ వీరిని ఎన్నుకున్నారు. ప్రస్తుతం చిరంజీవి నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం పాలిచర్లవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా, ఎస్.కె. బాబు గూడూరు మండలంలోని నెల్లటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. గూడూరు ప్రాంతానికి చెందిన ఇద్దరు నేతలు రాష్ట్ర స్థాయి బాధ్యతలకు ఎంపిక కావడంపై స్థానిక ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

**సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుండే చిరంజీవి,బాబులు రాష్ట్ర స్థాయిపదవులకు ఎంపికకావడంగూడూరు డివిజన్‌ఉపాధ్యాయులకు శుభపరిణామమని నాయకులు పేర్కొన్నారు. రాబోయే రెండేళ్లలో ఉపాధ్యాయుల సర్వీసు,ఆర్థిక,ఆర్థికేతర సమస్యల పరిష్కారంతోపాటు విద్యార్థులసంక్షేమం కోసం వారుఅహర్నిశలు శ్రమించాలని ఆకాంక్షించారు

**శుభాకాంక్షల వెల్లువ:**

రాష్ట్ర పీఠానికి ఎన్నికైన చిరంజీవి, బాబులకు ఏపీటీఎఫ్ గూడూరు మండల అధ్యక్షుడు ఎ. భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మీనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ ఎం. జైపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బి. శివకుమార్, గూడూరు టౌన్ నాయకులు శివరాంప్రసాద్,షఫీ, మోహన్ తదితరులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఏలూరు ఏరియా జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేయండి

- **ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు**
- **భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ఏలూరు ఏరియా సమితి**




**ఏలూరు:** సమావేశం కొల్లూరి సుధారాణి అధ్యక్షతన ఆర్.ఆర్.పేట, స్ఫూర్తి భవన్ నందు జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మతోన్మాద శక్తుల పాలనలో ప్రజలంతా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆలోచన చేయకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ అధికారం లేని రాష్ట్రాల్లో ఈడి దాడులు చేయిస్తున్నారని ఎద్దేవా చేశారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట ఓట్లు తొలగించి అడ్డదారిలో అధికారంలోక వస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానా లపై ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పేం దుకు కమ్యూనిస్టు పార్టీ శ్రేణుల్ని చైతన్యపరి చేందుకు జిల్లా వ్యాప్తంగా జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా జూన్ 9వ తేదీన ఏలూరు ఏరియా సమితి జనరల్ బాడీ సమావేశం ఆర్ ఆర్ పేట స్ఫూర్తి భవన్ నందు జరుగుతుందని దాన్ని జయప్రదం చేసేందుకు ప్రతిఒక్క పార్టీ సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ భారత భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిర్వహించే ప్రజా ఉద్యమాలలో మరింత చురుకుగా పనిచేసేందుకు పార్టీ నాయకత్వానికి దిశా నిర్దేశం చేసేందుకు జూన్ 9నజరుగుతున్న జనరల్ బాడీ సమావేశాన్ని కౌన్సిల్ సభ్యులందరూ బాధ్యత వహించి జయప్రదం చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, మావూరి విజయ, గొర్లి స్వాతి, భజంత్రీ శ్రీనివాసరావు, శాయన అబిలాష్ కుమార్, కొండేటి రాంబాబు, బాలిన కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం సహించను:

### అధికారులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్చరిక



**రాయదుర్గం:** "మంచినీరు అన్నది ప్రజల కనీస అవసరం. ఉన్న నీటిని కూడా సక్రమంగా ఇవ్వలేకపోతే..! అంతకంటే అసమర్థత ఇంకేముంటుంది.రాయదుర్గం ప్రజలు మంచి వారు కాబట్టి బతికి పోతున్నాం. లేదంటే పరిస్థితులు తీవ్రంగా ఉండేవని" మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం ఆయన ఇరుశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారి పనితీరు, సమన్వయ లోపంపై అసంతృప్తి, అసహనం వ్యక్తం చేశారు. రాయదుర్గం పట్టణ ప్రజలకు సక్రమంగా తాగునీరు అందించడంలో ఇరు శాఖల వైఫల్యాన్ని తీవ్రస్థాయిలో ఆక్షేపించారు. మున్సిపాలిటీ మరియు విద్యుత్ శాఖల మధ్య సమన్వయం పూర్తిగా లోపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించడంపై దృష్టి పెట్టకుండా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు రోజుమార్చి రోజు లేదా కనీసం మూడు రోజులకు ఒకసారి తాగునీరు తప్పక ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే... ఏడు, ఎనిమిది రోజులకోసారి కూడా నీరు ఇవ్వలేకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు అధికారులను హెచ్చరించినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ప్రజల సమస్య కాబట్టి నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇదే సమస్య మీ ఇంటిదయితే..! మీ ఇంట్లో ఆడవారు తాగునీరు రావటం లేదని మిమ్మల్ని నిలదీస్తే..! ఇలాగే ఉంటారా..అంటూ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కేవలం విధి నిర్వహణ ముగిస్తే తమ జీతం తమకు వస్తుందన్న ధోరణితో పని చేయడం సరికాదన్నారు. ప్రజల్లో తనకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి మీరంతా ఇక్కడ పని చేస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. బాధ్యతారాహిత్య ధోరణిని వెంటనే మార్చుకోవాలని, ప్రజల సమస్యను తమ సమస్యగా భావించి పనిచేయాలని, సూచించారు. ఇకపై ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోమవారం నుంచి నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలను స్వయంగా సందర్శిస్తానని, అక్కడ సంబంధిత అధికారులను పిలిచి ప్రజల ముందు సమస్యపై వివరణ కోరుతానని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు మిమ్మల్ని ప్రశ్నించినా, నిలదీసిన వారు తీసుకునే నిర్ణయానికి మీరంతా కట్టుబడాల్సిందన్నారు. ఇదే విధంగా సమన్వయ లోపం, నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల ముందు నిలబెట్టడం లేదా క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేయడం తప్ప మరో మార్గం ఉండదని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, డిఈ సురేష్, ఏఈ నాగభూషణం, ఎలెక్ట్రికల్ ఎడిఈ శ్రీనివాసు,ఏ.ఈ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బోర్డుపై ప్రైవేట్ 'యాడ్'.. సైదాపురంలో విమర్శల వెల్లువ

- **విద్యుత్ సబ్ స్టేషన్ నామఫలకంపై మొబైల్ షోరూమ్ ప్రకటన**
- **నిబంధనలు గాలికొదిలేసిన స్థానిక అధికారులు ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగిస్తోందని ప్రజల ఆగ్రహం**






**గూడూరు:** ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్ వ్యాపారాలకు ప్రచార వేదికలుగా మారుతున్నాయి. ప్రజా సేవే పరమావధిగా సాగాల్సిన ప్రభుత్వశాఖల నామఫలకాలు, ఇప్పుడు ప్రైవేట్ సంస్థల వాణిజ్య ప్రకటనలకు అడ్డాగా మారుతుండటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.నెల్లూరు జిల్లా సైదాపురం మండల కేంద్రంలోని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ కి చెందిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం (సబ్ స్టేషన్),సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయ అధికారిక బోర్డుపై ఒక ప్రైవేట్ మొబైల్ షోరూమ్‌కు సంబంధించిన ప్రకటన దర్శనమివ్వడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**'ఉచితం' పేరిట ఉల్లంఘనలు..**

సదరు మొబైల్ షాప్ వారు స్పాన్సర్‌షిప్ రూపంలో బోర్డును ఉచితంగా తయారు చేయించి ఇవ్వగా.. అందుకు ప్రతిఫలంగా బోర్డు కింది భాగంలో "0% డౌన్‌పేమెంట్, రోజుకు రూ. 89/- ఈఎంఐ" అంటూ తమ కమర్షియల్ యాడ్స్ వేసుకున్నట్లు స్పష్టమవుతోంది. కార్యాలయాల నామఫలకాల ఏర్పాటుకు ప్రభుత్వ రంగ సంస్థ అయిన విద్యుత్ శాఖకు ప్రత్యేక బడ్జెట్, నిధులు ఉన్నప్పటికీ.. స్థానిక అధికారులు శ్రమ తగ్గించుకోవడానికో లేదా బడ్జెట్ లేదనే నెపంతోనో ఇలాంటి షార్ట్‌కట్ దారులను ఆశ్రయించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

**నిబంధనలు ఏం చెప్తున్నాయి**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాపర్టీ (ప్రివెన్షన్ ఆఫ్ డిస్ఫిగర్‌మెంట్) చట్టం ప్రకారం.. ఉన్నతాధికారుల స్పష్టమైన అనుమతి లేదా ప్రభుత్వ ప్రత్యేక జీవో లేకుండా ప్రభుత్వ కార్యాలయాల బోర్డులపై ప్రైవేట్ వ్యాపార ప్రకటనలు వేయడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధం. అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ శాఖ అధికారుల వివరాలు, ఫోన్ నెంబర్ల కోసం ప్రజలు ఈ బోర్డులను ఆశ్రయిస్తుంటారు. అలాంటి చోట సగానికి పైగా ప్రైవేట్ ప్రకటనలు ఆక్రమించడం వల్ల ప్రజల దృష్టి మళ్ళుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం:**

ప్రభుత్వ బోర్డులపై ఇలాంటి ప్రైవేట్ బ్రాండ్లను ప్రదర్శించడం వల్ల, సదరు వ్యాపారానికి ప్రభుత్వం అధికారికంగా మద్దతు ఇస్తోందనే తప్పుడు సంకేతం ప్రజల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ కార్పొరేట్ సామాజిక బాధ్యత సీఎస్ఆర్ కింద సాయం చేయాలనుకుంటే మౌలిక వసతులు కల్పించాలే తప్ప, ఇలా ప్రభుత్వ బోర్డులనే ప్రచార సాధనాలుగా మార్చుకోవడం సమంజసం కాదంటున్నారు. నేడు మొబైల్ షాపునకు అనుమతి ఇస్తే.. రేపు వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ల వారు కూడా ఉచిత బోర్డుల పేరుతో ప్రభుత్వ ప్రాంగణాల్లోకి చొరబడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే సదరు ప్రైవేట్ ప్రకటనను తొలగించి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉందాం ఆరోగ్యంగా జీవిద్దాం




**రేణిగుంట:** రేణిగుంట మండలం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, స్వీకార్ టాటా క్యాన్సర్ ఆసుపత్రి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలోని మానవ హక్కులు మరియు సామాజిక అభివృద్ధి విభాగం మరియు జనాభా అధ్యయన విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో రేణిగుంట అంబేద్కర్ కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ తేనెపల్లి జనార్ధన్ మాట్లాడుతూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మన రేణిగుంట పట్టణంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి అవగాహన ర్యాలీలు మరియు సదస్సులు నిర్వహించడం ఎంతో అవసరమని నేడు మనం చూస్తే పొగాకు ఉత్పత్తులు వాడకం వల్ల ఊపిరితిత్తులకు సంబంధించినటువంటి జబ్బులు ఆస్మా నోటి క్యాన్సర్ అనేక ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడి తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసై చిన్న వయసులోనే గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారని వీటన్నిటికీ కారణం పొగాకు ఉత్పత్తులను వినియోగించడం పొగ త్రాగడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఒకరు పొగ తాగడం వల్ల పక్కవారికి కూడా హాని కలిగించే విధంగా ఉన్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగటం నిషేధించిన కూడా దానిపైన చర్య తీసుకోకుండా ఉండటం వల్ల సమస్య ఎక్కువ అవుతున్నదని కావున ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తుంటే పోలీసు వారికి తెలియజేసి వారికి శిక్ష పడే విధంగా ముందుకు వస్తే చాలావరకు సమాజానికి మేలు చేసిన వారు అవుతామని ప్రభుత్వాలు కూడా పొగాకు ఉత్పత్తులను తగ్గించి వాటి ద్వారా వచ్చే పన్ను కంటే ప్రజలకు ఆరోగ్యం పైన ఎక్కువగా ఖర్చు పెడుతున్నదని వీటన్నిటిని కూడా దృష్టిలో ఉంచుకొని పొగాకు ఉత్పత్తులను తగ్గించాలని తెలియజేసినారు అనంతరం ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్ధాల రవి బాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు పొగాకు ఉత్పత్తి చేసే రైతులకు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలు ఇతర పంటల పైన అవగాహన కల్పించి దశలవారీగా పొగాకు ఉత్పత్తులను తగ్గించి యువతను చెడు వ్యసనాల వైపు ఆకర్షించే విధంగా లేకుండా పొగాకు ఉత్పత్తిలో వాటి వల్ల కలిగే దుష్ప్రభావాల పైన అవగాహన కల్పించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నదే నా ఆకాంక్ష అని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఆశ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి జులియన్ రాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ కామరాజు ఎంపిహెచ్ఓలు రాజు, నాగరాజు స్వీకార్ టాటాక్యాన్సర్ ఆసుపత్రి తిరుపతి జిల్లా మేనేజర్ హేమంత్ కుమార్ ఆశా వర్కర్లు ఏఎన్ఎంనర్సులు పోలీసువారు ఆకాంక్ష సంస్థ మెంబర్ డాక్టర్ డి.కోదండ రామిరెడ్డి సంస్థ వాలంటీర్ మస్తాన్ ఇతర నగర ప్రజలు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 5 ఏళ్ల వయసులోనే మొదలైన ప్రయాణం

ఐపీఎల్ 2026 సీజన్‌లో క్రికెట్ అంటే పెద్దగా తెలియని వాళ్ళను కూడా ఆకర్షించిన ఒకే ఒక్క కుర్రాడు వైభవ్ సూర్యవంశీ. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేసి సంచలనం సృష్టించిన ఈ 15 ఏళ్ల కుర్రాడి బ్యాటింగ్‌కు యావత్ క్రికెట్ ప్రపంచం ఫిదా అయింది. అలాగే నిన్న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన క్వాలిఫైయర్ 2 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడిపోయినప్పటికీ, వైభవ్ మాత్రం 47 బంతుల్లో 96 రన్స్ చేసి మరోసారి తన సత్తా చాటాడు. ఈ 15 ఏళ్ల పవర్ హిట్టర్ వైభవ్ సూర్యవంశీ స్వస్థలం బీహార్ అని అందరికీ తెలిసిందే. ఇక తండ్రి చిన్నప్పుడే తన పరిధిలో క్రికెట్ ఆటను అలవాటు చేశాడు. అయితే అతని క్రికెట్ ప్రయాణం ఏ పెద్ద కార్పొరేట్ అకాడమీలోనో ప్రారంభం కాలేదు. ముజఫర్‌పూర్‌లోని ఒక సాధారణ ముఖర్జీ సెమినరీ మైదానంలో అతని పునాది పడింది. రంజీ ఆటగాడు, వైభవ్ మొదటి కోచ్ అయిన అతుల్ ప్రియంకర్ తెలిపిన వివరాల ప్రకారం కేవలం 5 ఏళ్ల వయసులోనే వైభవ్ తన వద్దకు క్రికెట్ నేర్చుకోవడానికి వచ్చాడట. దాదాపు 3 ఏళ్ల పాటు అక్కడ అకాడమీలోనే ప్రాక్టీస్ చేసిన తర్వాత మెరుగైన వసతుల కోసం, ఇంకా పెద్ద ఆటగాళ్లతో ఆడటం కోసం తాజ్‌పూర్ వెళ్లాల్సి వచ్చింది. ఇక అక్కడ కోచ్ మనీష్ ఓజా దగ్గర తన ఆటను మరింత మెరుగుపరుచుకున్నాడు.వైభవ్?కు ఆటలో ఉన్న అతి పెద్ద బలం ఎవరికీ భయపడకుండా ఆడే తత్వం అని కోచ్ అతుల్ చెబుతున్నాడు. క్రీజులో ఉన్నప్పుడు బౌలర్ ఎవరు, అతని రికార్డు ఏంటి అనే విషయాలను వైభవ్ అస్సలు పట్టించుకోడట. ఈ సీజన్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ లాంటి వరల్డ్ క్లాస్ బౌలర్ల బౌలింగ్‌లో కూడా అతను ఏమాత్రం భయపడకుండా భారీ సిక్సర్లు కొట్టిన విధానమే అందుకు నిదర్శనం. కేవలం బంతిని



మాత్రమే చూసి ఆడటం అతని స్టైల్ అని, అవుట్ అవుతానేమో అనే భయం అతనికి చిన్నప్పటి నుంచి అస్సలు లేదని అతుల్ స్పష్టం చేశాడు. కేవలం టీ20 ఫార్మాట్‌లో మాత్రమే కాకుండా వైభవ్‌కు టెస్ట్ క్రికెట్‌లో కూడా మంచి పట్టు ఉందని కోచ్ అతుల్ గుర్తు చేశాడు. అండర్ 19 స్థాయిలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినప్పుడు టెస్ట్? ఫార్మాట్‌లో అతను సెంచరీ సాధించి తన సత్తా ఏంటో నిరూపించుకు న్నాడు. అతని బేసిక్స్ చాలా బలంగా ఉన్నాయని, సరైన అవకాశాలు ఇస్తూ కరెక్ట్ గైడెన్స్ ఇస్తే భవిష్యత్తులో టెస్ట్ క్రికెట్‌లో కూడా అతను అద్భుతాలు చేస్తాడని అతుల్ ధీమా వ్యక్తం చేశాడు. చిన్న వయసు నుంచే భారీ ఇన్నింగ్స్‌లు ఆడటం అతనికి అలవాటుగా మారిపోయిందని ప్రశంసించాడు. ఇక వైభవ్ మరో కోచ్ మనీశ్ ఓజా కూడా తన శిష్యుడి ఆట తీరుపై ఎంతో సంతోషంగా ఉన్నాడు. ఐపీఎల్‌లో ఈ స్థాయి బ్యాటింగ్ ఊరికే రాదని, దీని వెనుక ఏళ్ల తరబడి శ్రమ, క్రమశిక్షణ దాగి ఉన్నాయని మనీశ్ అన్నాడు. గత సీజన్‌లో దిగ్గజ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలో ఆడిన వైభవ్, ఇప్పుడు కుమార సంగక్కర లాంటి లెజెండ్ మార్గదర్శకత్వంలో రాటుదేలుతున్నాడు. అండర్ 19 వరల్డ్ కప్ సమయంలో భారీ ఇన్నింగ్స్‌లను కొనసాగించలేకపోవడం అతని బలహీనతగా ఉండేది, కానీ ఇప్పుడు ఆ లోపాన్ని సరిదిద్దుకుని ఎంతో మెచ్యూరిటీతో ఆడుతున్నాడని మనీష్ వివరించాడు.ప్రస్తుతం ఆడుతున్న తీరు చూస్తుంటే జాతీయ జట్టు తరపున ఆడేందుకు వైభవ్ పూర్తిగా సిద్ధమయ్యాడని అతని కోచ్‌లు ఇద్దరూ నమ్మకంగా చెబుతున్నారు. అతడిని వెంటనే టీమ్‌ఇండియా టీ20, వన్డే జట్లలోకి తీసుకోవాలని మనీశ్ ఓజా సెలెక్టర్లకు సూచిస్తున్నాడు. రానున్న వన్డే వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కుర్రాళ్లను ఇప్పటి నుంచే సానపట్టాలని తెలిపారు. సచిన్ తెందూల్కర్‌కు కెరీర్ ఆరంభంలో ఎలాగైతే అవకాశాలు ఇచ్చారో, వైభవ్‌కు కూడా అలాగే ఛాన్స్ ఇస్తే అతడు టీమిండియాకు అతి పెద్ద మ్యాచ్ విన్నర్‌గా మారతాడని నమ్మకం వ్యక్తం చేశాడు. భారత క్రికెట్ చరిత్రలో ఒక్కో కాలంలో ఒక్కో స్టార్ ప్లేయర్ హవా నడిచింది. సచిన్ తెందూల్కర్ నుంచి మొదలైతే ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ వరకు తమదైన ముద్ర వేశారు. రాబోయే కాలం కచ్చితంగా వైభవ్ సూర్యవంశీదే అవుతుందని కోచ్ మనీశ్ జోస్యం చెబుతున్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా రాణించడం అతిపెద్ద సవాల్ అని, ఆ ఫార్మాట్‌లో సక్సెస్ కావాలంటే చాలా ఓపిక అవసర మని ఆయన గుర్తు చేశాడు. టెస్ట్ క్రికెట్‌కు తగ్గట్టుగా కూడా త్వరలోనే తనను తాను మార్చుకుంటాడని నమ్మకంతో ప్రశంసలు కురిపించారు.

# ఆర్‌సీబీతో ఫైనల్లో మాకు అడ్వాంటేజ్..

**• గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ధీమా**



ఐపీఎల్ 2026 సీజన్ ముగింపునకు వచ్చేసింది. ఆదివారం అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. రెండు టీమ్స్ కూడా తమ రెండో ఐపీఎల్ టైటిల్ పై కన్నేశాయి. ఈ మెగా ఫైనల్ కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడాడు. కెప్టెన్ గా తన మొదటి ఐపీఎల్ ట్రాఫీకి అడుగు దూరంలో ఉన్నా, తనపై ఎలాంటి ఎక్స్‌పెక్టేషన్స్ ప్రెజర్ లేదని అతడు స్పష్టం చేశాడు. అహ్మదాబాద్ గ్రౌండ్ తమకు హోం పిచ్ కావడం వల్ల ఇక్కడి వికెట్, గ్రౌండ్ కండిషన్స్ పై పూర్తి అండర్‌స్టాండింగ్ ఉందని గిల్ తెలిపాడు. ఇక్కడ గెలవడానికి ఎలాంటి క్రికెట్ ఆడాలో తమకు బాగా తెలుసని, ఈ ఫెమిలియారిటీ తమకు ఖచ్చితంగా ప్లస్ పాయింట్ అవుతుందని చెప్పాడు. క్వాలిఫైయర్ 2 లో రాజస్థాన్ ను ఓడించి అహ్మదాబాద్ చేరిన తమకు ట్రావెలింగ్ వల్ల కొంచెం అలసట ఉన్నా, ఫైనల్స్ అనేది పూర్తిగా మెంటల్ గేమ్ అని అతడు అన్నాడు. మానసికంగా ఏ టీమ్ స్ట్రాంగ్ గా ఉంటే ఆ జట్టుదే విజయం అని అతడు వివరించాడు. క్వాలిఫైయర్ 1 లో ఆర్‌సీబీ చేతిలో ధర్మశాలలో ఎదురైన ఘోర పరాజయాన్ని తాము మర్చిపోయామని హింట్ ఇచ్చాడు.మిగతా టీమ్స్ లాగా మొదటి బంతి నుంచే హిట్టింగ్ చేయకుండా, వికెట్లు కాపాడుకుంటూ చివర్లో స్కోర్ పెంచే తమ ఓల్డ్ స్కూల్ బ్యాటింగ్ అప్రోచ్ ను గిల్ డిఫెండ్ చేసుకున్నాడు. మ్యాచ్ లో గెలవడం మాత్రమే ముఖ్యం తప్ప, అది ఎలా సాధించామనేది మేటర్ కాదని అన్నాడు. పిచ్ స్లోగా ఉన్నప్పుడు సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోర్ బోర్డును రన్ చేయడం అవసరమని చెప్పాడు. తక్కువ డాట్ బాల్స్ ఆడే టీమ్ కే ఎక్కువ స్కోర్ చేసే ఛాన్స్ ఉంటుందని అతడు అభిప్రాయపడ్డాడు. తన ఓపెనింగ్ పార్ట్ నర్ సాయి సుదర్శన్ తో కలిసి ఇలాంటి సాలిడ్ ఫౌండేషన్ వేయడానికే ట్రై చేస్తానని చెప్పాడు.కొత్త బంతితో బౌలింగ్ చేసేటప్పుడు బ్యాటర్లకు కష్టంగా ఉండే టెస్ట్ మ్యాచ్ గుడ్ లెంగ్త్ ను తమ బౌలర్లు పక్కాగా వాడుతున్నట్లు గిల్ వివరించాడు. క్వాలిఫైయర్ 2 లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని కట్టడి చేయడానికి తాము వాడిన బౌన్సర్ల స్ట్రాటజీ అద్భుతంగా వర్కవుట్ అయిందని అతడు గుర్తు చేశాడు. సూర్యవంశీ 96 రన్స్ చేసినా, తమ బౌలర్లు వేసిన బౌన్సర్ల కచ్చితత్వం వల్ల అతడు ఫ్రీగా ఆడలేకపోయాడని చెప్పాడు.

# భువనేశ్వర్ ఆర్‌సీబీకి అసలైన 'గేమ్ ఛేంజర్'!



ఐపీఎల్ ఫైనల్ పోరు కోసం బరిలోకి దిగేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సిద్ధంగా ఉంది. ఈ కీలకమైన మ్యాచ్‌లో కోహ్లీ, పడిక్కల్‌ల బ్యాటింగ్ ఎంత ముఖ్యమో, బౌలింగ్ దళంలోని ఒక ఆటగాడి బాధ్యత కూడా అంతే పెరిగింది. ఫైనల్ పోరులో గుజరాత్ టైటాన్స్‌ని ఓడించి కప్ గెలవాలనే స్పష్టమైన వ్యూహం ఆర్సీబీకి ఉంది. మ్యాచ్‌పై ఉత్సాహం పతాకస్థాయిలో ఉంది, అభిమానులు విజయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లాస్ట్ టైమ్ గెలవడంతో.. మళ్లీ గెలిచి.. "ఈ సాలా కప్ నందే" అనాలని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.క్రికెట్ పండితుల ప్రకారం, ఆర్సీబీ విజయాన్ని ఖాయం చేయడానికి ఫైనల్‌లో భువనేశ్వర్ కుమార్‌కి కేవలం 3 వికెట్లు మాత్రమే అవసరం. తన స్వింగ్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌లను కట్టడి చేయగల భువనేశ్వర్ కుమార్ సామర్థ్యం.. ఆర్సీబీ శిబిరంలో కొత్త ఆశలను రేకెత్తించింది.

గుజరాత్ జట్టుకి బ్యాటింగ్ అతి పెద్ద ప్లస్ పాయింట్. ఆ బ్యాటింగ్ వెన్నెముకను విరిచేందుకు భువనేశ్వర్ కుమార్ వేసే మొదటి కొన్ని ఓవర్లు కీలకం కానున్నాయి. అది వర్కవుట్ అయితే.. తిరుగుండదు.ఆర్సీబీ గెలవాలంటే.. జీటీ జట్టులోని కీలక ఆటగాళ్లైన సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, జోస్ బట్లర్ వికెట్లు తీసి తీరాలి. ఈ ముగ్గురు ఆటగాళ్లూ క్రీజులో నిలిస్తే, జీటీ భారీ స్కోర్లు సాధించడం సులభం. అందువల్ల, భువనేశ్వర్ కుమార్ తన తెలివైన బౌలింగ్‌తో వారిని త్వరగా ఔట్ చేస్తే, జీటీ జట్టు విజయగాథ గోవిందే అవుతుందనడంలో సందేహం లేదు.ఈ ఉత్కంఠ భరితమైన ఫైనల్.. గుజరాత్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది. టాస్ గెలవాలన్న కెప్టెన్ నిర్ణయం మ్యాచ్ గమనాన్ని మార్చగలదు. అహ్మదాబాద్ పిచ్ ఫాస్ట్ బౌలర్లకు ఎక్కువ సహకారం అందించే అవకాశం ఉంది. ఆదివారం మే 31 నాడు సాయంత్రం 7 గంటలకు టాస్ జరగనుండగా, మ్యాచ్ 7.30 గంటలకు ప్రారంభమవుతుంది. యావత్ భారతదేశం ఈ మ్యాచ్‌ను వీక్షించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తోంది.గతంలో జరిగిన మ్యాచ్‌లో జీటీపై ఆర్‌సీబీకి ఉన్న రికార్డును పరిగణనలోకి తీసుకుంటే, ఈసారి సిల్వర్ టీమ్ ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. జట్టు ఐక్యత, ఆటగాళ్ల ఫామ్ ఆర్‌సీబీని ఫేవరేట్ టీమ్‌గా మార్చాయి. ఫైనల్ ఒత్తిడిని తట్టుకుని, తమ అసలైన ఆటను ప్రదర్శించగలిగితే, ట్రోఫీ కచ్చితంగా బెంగళూరుకే దక్కుతుంది.భువనేశ్వర్ కుమార్‌పై జట్టు మొత్తానికీ నమ్మకం ఉంది. అతను కొత్త బంతితో వేసే ప్రతీ బంతీ.. జీటీ బ్యాట్స్‌మెన్‌లకు మింగలేని వేడి నూనెలా ఉంటుంది.

# గుజరాత్‌పై ఇర్ఫాన్ పఠాన్ ఆగ్రహం

ఐపీఎల్ రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని అవుట్ చేయడానికి గుజరాత్ టైటాన్స్ బౌలర్లు అనుసరించిన బాడీ లైన్ బౌలింగ్ వ్యూహంపై భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. కేవలం 15 ఏళ్ల కుర్రాడిపై అంతగా విరుచుకు పడటం తన మనసును గాయ పరిచిందంటూ పఠాన్ భావోద్వేగానికి లోనయ్యాడు.ఐపీఎల్ 19వ సీజన్ ముగింపు దశకు చేరుకుంది. నిన్న జరిగిన రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై గుజరాత్ టైటాన్స్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఈ నెల 31న జరగబోయే మహా సంగ్రామంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టుతో గుజరాత్ తలపడనుంది. అయితే, ఈ మ్యాచ్ ఫలితం కంటే కూడా రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశి బ్యాటింగ్, అతనిపై గుజరాత్ బౌలర్లు ప్రయోగించిన అస్త్రాలే ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కీలక మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో, 15 ఏళ్ల వయసున్న వైభవ్ సూర్యవంశీని ఒత్తిడిలోకి నెట్టేందుకు గుజరాత్ టైటాన్స్ బౌలర్లు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. నిరంతరం షార్ట్ పిచ్ బంతులు వేస్తూ, నేరుగా అతని శరీరాన్ని లక్ష్యంగా చేసుకుని (బాడీ లైన్ బౌలింగ్) బౌలింగ్ చేశారు. బంతులు వరుసగా ఒంటికి తగులుతున్నా, ఆ వయసులోనే వైభవ్ చూపిన అసాధారణ ధైర్యం అందరినీ ఆశ్చర్యపరిచింది. గుజరాత్ బౌలర్ల వ్యూహాలను చిత్తు చేస్తూ కేవలం 47 బంతుల్లోనే 96 పరుగుల సునామీ ఇన్నింగ్స్ ఆడి రాజస్థాన్‌కు భారీ స్కోరు అందించాడు. మ్యాచ్ అనంతరం ఈ బాడీ లైన్ బౌలింగ్ వ్యూహంపై ఇర్ఫాన్ పఠాన్ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. అత్యున్నత స్థాయి క్రికెట్‌లో సీనియర్ ఆటగాళ్లతో పోటీ పడుతున్నప్పుడు ఇలాంటి కఠినమైన వ్యూహాలు సహజమేనని తనకు తెలుసని పఠాన్ పేర్కొన్నాడు. అయితే, ఒక తండ్రి స్థానంలో ఉండి ఆలోచిస్తే మాత్రం ఆ చిన్న వయసు కుర్రాడి శరీరాన్ని టార్గెట్ చేస్తూ బౌలింగ్ చేయడం తన మనసుకు అస్సలు నచ్చలేదని స్పష్టం చేశాడు. కేవలం 15 ఏళ్ల వయసున్న ఆటగాడిపై అంతటి ఒత్తిడి తీసుకురావడం బాధాకరమంటూ ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించాడు. గుజరాత్ బౌలర్లు ఎంతగా భయపెట్టాలని చూసినా వెనక్కి తగ్గకుండా, శరీరంపై దెబ్బలు తింటూనే వైభవ్ సూర్యవంశి ఆడిన ఇన్నింగ్స్‌పై మాజీ క్రికెటర్లు, క్రీడా విశ్లేషకులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇంత చిన్న వయసులో అంతటి పరిపక్వత, మానసిక దృఢత్వం ప్రదర్శించడం నిజంగా అద్భుతమని కొనియాడుతున్నారు. గుజరాత్ మ్యాచ్ గెలిచి ఫైనల్ చేరినప్పటికీ, నిన్నటి మ్యాచ్‌లో అసలైన హీరో మాత్రం వైభవ్ సూర్యవంశి అంటూ అభిమానులు సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు.



# ఐపీఎల్ వేడుకలు పూర్తిగా నిషేధం!!

**• బెంగళూరు పోలీసులు సంచలన నిర్ణయం**



ఐపీఎల్ 2026 ఫైనల్లో ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడనున్న సంగతి తెలిసిందే. మే 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ కీలక మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలోనే ఆర్సీబీ ఫ్రాంఛైజీ వరుసగా రెండో ఏడాది కూడా ఐపీఎల్ కప్‌ను ముద్దాడి సరికొత్త రికార్డు సృష్టించాలని అభిమానులు ఎంతగానో ఆశిస్తున్నారు. అయితే ఈ మహాసంగ్రామానికి ముందే బెంగళూరు క్రికెట్ అభిమానులకు అక్కడి పోలీసులు ఊహించని షాక్ ఇచ్చారు. నగరంలో బహిరంగంగా ఐపీఎల్ వేడుకలు జరుపుకోవడంపై బెంగళూరు పోలీసులు పూర్తిగా నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.బెంగళూరు పోలీసులు ఇంతటి కఠినమైన నిర్ణయం తీసుకోవడం వెనుక గతేడాది జరిగిన ఓ చేదు అనుభవం ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్లో ఆర్సీబీ తొలిసారి టైటిల్ గెలిచినప్పుడు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. అయితే ఆ సమయంలో స్టేడియం బయట ఒక్కసారిగా తొక్కిసలాట జరిగి ఏకంగా 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అప్పట్లో ఆర్సీబీ యాజమాన్యం వైఫల్యంగా, పోలీసుల నిర్లక్ష్యంగా తీవ్ర విమర్శలకు దారితీసింది. దీంతో ఈ సారి ఎలాంటి రిస్క్ తీసుకోకూడదని భావించిన బెంగళూరు పోలీస్ శాఖ ముందస్తుగానే కఠినమైన ఆంక్షలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.బెంగళూరు నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ట్రాఫిక్ జామ్‌లు, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి ఈ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా బహిరంగ ప్రదేశాలలో మ్యాచ్‌లు వీక్షించేందుకు వీలుగా ఏర్పాటు చేసే పెద్ద ఎల్‌ఈడీ స్క్రీన్‌లపై నిషేధం విధించారు. మాల్స్, పబ్‌లు, ఇతర బహిరంగ ప్రదేశాలలో సాధారణ ప్రజల కోసం లైవ్ బ్రాడ్‌కాస్టింగ్‌ను ఏర్పాటు చేయవద్దని యాజమాన్యాలను కోరారు. అలాగే రోడ్లపై బైక్ ర్యాలీలు తీయడం, పటాకులు కాల్చడంపై కూడా పూర్తిగా ఆంక్షలు విధించారు.దీంతో పాటు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, గొడవలకు దిగడం వంటి పనులు చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని పోలీసులు గట్టిగా హెచ్చరించారు. నగర ప్రజలంతా క్రమశిక్షణతో, ప్రశాంతంగా ఉంటూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గత ఏడాది కప్ గెలిచిన ఆనందంలో ఉన్న ఆర్సీబీ అభిమానులకు, ఈసారి డబుల్ ధమాకా సెలబ్రేషన్స్ చేసుకోవాలనుకున్న తరుణంలో పోలీసుల నుంచి వచ్చిన ఈ ప్రకటన తీవ్ర నిరాశను మిగిల్చిందనే చెప్పాలి.

# సెమీఫైనల్లో ఓటమి.. ఆసియా క్రీడలకు దూరమైన ఒలింపిక్ విజేత..!



పారిస్ ఒలింపిక్స్ అనంతరం రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికి.. ఆసియా క్రీడలతో పునరాగమనం చేయాలనుకున్న వినేశ్ ఫొగాట్ కల చెదిరింది. భారత రెజ్లింగ్ సమాఖ్యతో పోరాడి, కోర్టు అనుమతితో ట్రయల్స్‌లో పాల్గొన్న ఆమె అనూహ్యంగా ఓటమి పాలైంది. మహిళల 53 కిలోల విభాగంలో పోటీపడి తొలి రెండు రౌండ్లలో గెలుపొందిన ఆమె కీలకమైన సెమీ ఫైనల్లో విఫలమైంది. మీనాక్షి గోయత్ చేతిలో 4-6తో పరాజయంతో ఆసియా క్రీడలకు దూరమైంది.ఈమధ్యే వీడ్కోలు నిర్ణయం వెనక్కి తీసుకున్న వినేశ్ ఫొగాట్‌కు ఆసియా క్రీడల ట్రయల్స్‌లో చుక్కెదురైంది. న్యూ ఢిల్లీలో శనివారం ఈ మెగా టోర్నీ కోసం జరిగిన రెజ్లర్ల ఎంపిక పోటీల్లో వినేశ్ ఓటమి పాలైంది. 50 కిలోల విభాగలో పోటీపడేందుకు రెజ్లింగ్ సమాఖ్య అనుమతించకపోవడంతో 53 కిలోల విభాగంలో బరిలోకి దిగిన ఆమె తొలి పోరులో జ్యోతిని 7-1తో ఓడించింది.



# కరిష్మాకపూర్ తాజా వెబ్ సీరిస్ బ్రౌన్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే పక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ

# పులి-మేకతో రోజా రీ ఎంట్రీ

సీనియర్ నటి, ఫైర్ బ్రాండ్ రోజా సెల్వమణి ఒకప్పుడు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రోజా.. రాజకీయాల్లోకి వచ్చాకా సినిమాలు తగ్గించారు. ఇక తాజాగా రోజా తమిళ్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చారు. దాదాపు 12 ఏళ్ళ తరువాత ఆమె నటిస్తోన్న చిత్రం లెనిన్ పాండియన్. ఈ సినిమా తెలుగులో పులి మేక అనే పేరుతో రిలీజ్ కానుంది. డి.డి. బాలచంద్రన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి మ్యూజిక్ మ్యాస్టో ఇళయరాజా సంగీతం అందించారు. ఈ చిత్రంలో గంగై అమరన్, దర్శన్ గణెళిశన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పులి మేక చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యం, రాజకీయాలు, మరియు పోలీసు వ్యవస్థ చుట్టూ తిరిగే ఒక పవర్‌ఫుల్ సామాజిక డ్రామాగా రూపొందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఒక




సామాన్య రైతు స్వేచ్ఛగా జీవించలేకపోతున్నాడనే బలమైన సంభాషణతో ఈ ట్రైలర్ మొదలయ్యింది. ఇంకోపక్క కానిస్టేబుల్ గా హీరో ఎన్ని అవమానాలు పడుతున్నాడో చూపించారు. పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్లపై జరిగే అణిచివేత, ఉన్నతాధికారుల అహంకారం, మరియు మట్టి మాఫియా వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. చట్టం, న్యాయం, మరియు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరిగే పోరాటమే ఈ సినిమా కథగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రోజా ఒక వయస్సు మళ్ళిన మహిళగా కనిపించారు. మరి ఈ చిత్రంతో రోజా రీఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.

# రికార్డులు తిరగరాస్తున్న కరుప్పు

**• 300 కోట్ల వసూళ్లను దాటిన మూవీ**




తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.




# దర్శకుడు సంపదీప్ రెడ్డి సమర్పణలో రోమాచంకం

అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా



# 'పెద్ది' కోసం ప్రాణం పెట్టిన రామ్ చరణ్.. రిలీజ్ తర్వాత సర్జరీకి సిద్ధం!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలు, ప్రచార కార్యక్రమాలతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా కోసం రామ్ చరణ్ ఎంతగా కష్టపడ్డారో తాజాగా వెలుగులోకి వచ్చిన విషయాలు అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాయి. 'పెద్ది' షూటింగ్ సమయంలో చరణ్ కంటికి, చేతికి గాయాలైన సంగతి తెలిసిందే. కంటికి చిన్న సర్జరీ చేయించుకున్నప్పటికీ, విశ్రాంతి తీసుకోకుండా వెంటనే షూటింగ్‌లో పాల్గొని తన అంకితభావాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషనల్ ఈవెంట్లలో కూడా ఆయన చేతికి సపోర్ట్ బ్రేస్‌తో కనిపిస్తున్నారు. దీంతో అభిమానుల్లో ఆయన ఆరోగ్యంపై చర్చ మొదలైంది.ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చరణ్ తన గాయం గురించి స్పందించారు. ఓ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ సమయంలో బలంగా కింద పడటంతో చేతి మణికట్టులోని కార్టిలేజ్‌కు గాయం అయినట్లు వెల్లడించారు. సినిమా విడుదలైన తర్వాత ఆ గాయానికి సంబంధించి సర్జరీ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై నిర్మాత వెంకట సతీష్ కిలారు కూడా స్పందించారు. సినిమాలో క్రికెట్, రెజ్లింగ్, రన్నింగ్ వంటి క్రీడా అంశాలు కీలకంగా ఉంటాయని, ముఖ్యంగా కుస్తీ సన్నివేశాల చిత్రీకరణ సమయంలో చరణ్‌కు గాయం అయినట్లు వెల్లడించారు.మరోవైపు దర్శకుడు బుచ్చిబాబు సానా కూడా చరణ్ అంకితభావాన్ని ప్రశంసించారు. సినిమా కోసం ఆయన ప్రాణం పెట్టి పనిచేశారని, గాయపడినా ఒక్క అడుగు కూడా వెనక్కి వేయలేదని చెప్పారు. ముఖ్యంగా సినిమాలోని కుస్తీ ఎపిసోడ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుందని, ఇప్పటివరకు తెలుగు తెరపై చూడని స్థాయిలో ఆ సన్నివేశాలను తెరకెక్కించినట్లు తెలిపారు.జాతీయ స్థాయి కుస్తీ పోటీల నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఇక సినిమా ప్రమోషన్స్‌ను దేశవ్యాప్తంగా భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ముంబై, భోపాల్, బెంగళూరు, ఢిల్లీ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించిన చిత్రబృందం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలపై దృష్టి పెట్టింది. 'పెద్ది' ప్రీ రిలీజ్ ఈవెంట్ జూన్ 1న విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనుంది. ఈ వేడుకకు పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. భారీ సంఖ్యలో అభిమానులు తరలిరానున్న నేపథ్యంలో నిర్వాహకులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ చిత్రంలో చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ, జగపతి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందించగా, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు.



# అజిత్ కుమార్‌కు మాతృవియోగం

తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడు అజిత్ కుమార్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తల్లి మోహిని మణి శనివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోసంబంధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. 84 ఏళ్ల మోహిని మణి మరణవార్త తెలిసిన వెంటనే తమిళ సినీ వర్గాలు, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారిలో అజిత్ కుమార్‌తో పాటు అనూప్ కుమార్, అనిల్ కుమార్ కూడా ఉన్నారు. కుటుంబ సభ్యులతో ఎంతో ఆప్యాయంగా ఉండే మోహిని మణి మరణం వారి కుటుంబానికి తీరని లోటుగా మారింది.2023లో అజిత్ తండ్రి పి.ఎస్. మణి అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. తల్లి మరణవార్త అందుకున్న వెంటనే విదేశాల్లో ఉన్న అజిత్ కుమార్ అత్యవసరంగా చెన్నైకి బయలుదేరినట్లు సమాచారం.

# వారణాసి స్టిల్స్ లీక్..జక్కన్న మౌనం




టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఈ చిత్రం ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లబోతోందనే సంకేతాలు మరింత బలపడ్డాయి. అయితే సినిమా షూటింగ్ ఎంత వేగంగా సాగుతోందో, అంతే వేగంగా లీకుల సమస్య కూడా చిత్రబృందాన్ని వెంటాడుతోంది. ముఖ్యంగా రాజమౌళి సినిమాల విషయంలో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని పేరుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల సమయంలో కూడా లీకులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం వరుసగా కొన్ని విజువల్స్ బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలల క్రితం మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్న కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్రబృందంపై రాజమౌళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని యూనిట్ సభ్యులను హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది.ఆ తర్వాత కొంతకాలం పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, తాజాగా మరోసారి లీకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల చిత్రీకరించిన ఉగ్రభట్టి గుహల నేపథ్యంలోని కీలక సన్నివేశాలకు సంబంధించిన కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో దర్శనమివ్వడంతో అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ దృశ్యాలు సినిమా కథలో కీలక భాగంగా భావిస్తున్న నేపథ్యంలో వాటి లీక్ కావడం యూనిట్‌కు ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది నెటిజన్లు ఈ లీకులు ఉద్దేశపూర్వకంగా బయటకు వచ్చినవై ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు లీకైన సన్నివేశాలు తుది చిత్రంలో ఉండకపోవచ్చని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొందరు మాత్రం రాజమౌళి తనదైన శైలిలో పరిస్థితిని హ్యాండిల్ చేస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని భావిస్తున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com